


మహా మనీషికి

# నమస్సుమాంజలి!

విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు..
అభినవ రాముడు, అల్లరి కృష్ణుడు..
చేతులెత్తి నమస్కరించాలనిపించే ఆరడుగుల అందగాడు
పల్లె జీవన సౌరభాలను వెండితెరపై పలికించినవాడు
జాన పదాలను జనపథంలోకి తెచ్చినవాడు
తెలుగు పలుకులకు తేనె వన్నె ఇచ్చినవాడు
విపత్తువేళలో అండగా నిలిచిన ఆపద్బాంధవుడు
తెలుగు ఆత్మగౌరవ పునఃప్రతిష్ఠాపకుడు
తెలుగు తేజాన్ని దిగంతాల బాట పట్టించినవాడు
తెలుగుదనానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచినవాడు
రాష్ట్ర, దేశ రాజకీయాలను మలుపు తిప్పినవాడు
పేదోళ్లకి కూడు, గూడు ఇచ్చి నీడజూపినవాడు
ఆడబిడ్డలకు అండగా నిలిచినవాడు
సామాజిక న్యాయానికి శ్రీకారం చుట్టినవాడు
పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తెచ్చినవాడు
ఎన్నటికీ అన్నగా పిలుచుకునే నందమూరి తారకరాముడు

**101వ జయంతి** సందర్భంగా..

**అన్నా.. నీకు తెలుగుజాతి వందనాలు!!**



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



సీఎస్ జవహర్‌రెడ్డిపై సీబీఐతో విచారణ
- తక్షణమే బదిలీ చేయాలి: కనకమేడల
2

చెవిరెడ్డి అవినీతిని ఆధారాలతో బయటపెడతా
స్పష్టం చేసిన చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని
8




## యుగపురుషుడు.. ఎన్టీఆర్!

*నేడు 101వ జయంత్యుత్సవాలు*

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లంటూ పేదరికం లేని సమాజానికి బాటలు వేసిన కారణజన్ముడు ఎన్టీఆర్. సినీ రంగంలో అద్భుతాలు సృష్టించి, రాజకీయ రంగంలో తనదైన ముద్రవేసిన తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక. తెలుగు ప్రజల ఆరాధ్య నాయకుడు. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు. ఎక్కడో కృష్ణా జిల్లా నిమ్మకూరు గ్రామంలో వెంకటరావమ్మ, లక్ష్మయ్య చౌదరి దంపతులకు 1923, మే 28న జన్మించి కృషి, పట్టుదలతో అంచెలంచెలుగా ఎదిగిన తెలుగుజాతి గుండెచప్పుడు ఎన్టీఆర్. ఆయన దివ్యమోహన రూపం సాంఘిక, పౌరాణిక, జానపద చలన చిత్రాలకు నిండుదనాన్నిచ్చింది. ఆయన వాక్పటిమ.. తెలుగు భాష తియ్యందనాన్ని, గొప్పతనాన్ని చాటి చెప్పింది. కళ కళ కోసం కాదు ప్రజా శ్రేయస్సు కోసం అని త్రికరణ శుద్ధిగా విశ్వసించి తదనుగుణంగా నడుచుకున్న ఏకైక కథానాయకుడు ఎన్టీఆర్. పేదవాడి ఈతిబాధలు చూసి చలించిపోయి రాజకీయాల్లోకి వచ్చిన ఎన్టీఆర్.. కాంగ్రెసేతర తొలి తెలుగు ముఖ్యమంత్రి అయ్యారు. దక్షిణాది రాజకీయాల్లో చరిత్ర సృష్టించడమే కాదు, తనదైన చెరగని సంతకం చేసిన తెలుగునేల ముద్దుబిడ్డ. తెలుగుదేశం పిలుస్తోంది రా.. కదలిరా.. అంటూ రాజకీయ చైతన్యానికి ఊపిరులూదిన ఆ దివ్యమంగళ స్వరూపాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన 101వ జయంతిని ఆంధ్ర రాష్ట్రమే కాదు, ప్రపంచం నలుమూలలావున్న తెలుగువాళ్లు, తెలుగు వాకిళ్లు పర్వదినంగా జరుపుకుంటున్నాయి. అన్నా నీకు వందనాలు అంటూ పార్టీ వ్యవస్థాపకుడి దివ్యస్మృతికి తెలుగుదేశం పార్టీ నిలువెత్తు వందనం సమర్పించుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ...

ప్రత్యేక కథనాలు లోపలి పేజీల్లో....

## అన్న ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించుకుందాం

- సేవా కార్యక్రమాలు చేపట్టండి
- టీడీపీ శ్రేణులకు అచ్చెన్నాయుడు పిలుపు



- వివరాలు 2 పేజీలో..

## రక్తమోడిన రహదారులు



- వేరువేరు ప్రమాదాల్లో 9 మంది మృతి
- చంద్రబాబు దిగ్భ్రాంతి

3

# కౌంటింగ్‌కు సమాయత్తం!

- ప్రధాన ఎన్నికల ఏజెంట్లకు టీడీపీ విస్తృత శిక్షణ
- విధి విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తర్ఫీదు
- కేంద్ర కార్యాలయం నుంచి జూమ్ సమావేశం

2

### పొలిటికల్ పెన్‌కౌంటర్



సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై ఫ్యాను పార్టీ నేతలు ఎక్కడా తగ్గట్లేదు. 'వైనాట్ వన్ సెవెంటీ ఫైవ్' పాచిపాటనే రోజుకో రకంగా ట్యూన్ చేసి వినిపిస్తుండటం విడ్డూరం. పోలింగ్ సరళిని చూసి ప్రపంచమంతా కూటమి గెలుపు గురించి మాట్లాడుతుంటే.. వైసీపీ గ్యాంగు మాత్రం '..పాచి పాట' వదలట్లేదు పాపం!

అబద్ధాల అభివృద్ధిని
ఎవరెస్ట్‌కు పెంచినావు!
ఆ పాపపు దరిద్రాన్ని
ఇక నువ్వే మోయగలవు!!

చాలు చాలు జలగన్నా
దుకాణాన్ని కట్టిపెట్టు!
గద్దెమీంచి దింపేందుకు
ఆంధ్రజనం కదిలినట్టు!!

ఓటమి ఊసెత్తితేనె..
మింగలేక కక్కలేక!
వైసీపీ గుబుల్‌గుబుల్
బతుకులేక.. చావలేక!!

దోపిడీలు దందాలలో
రాష్ట్రానికి జగను లార్డు?
కడుపుమండి ఆంధ్రజనం
వేసెనింక.. శుభంకార్డు!!

-మహాదేవ

జూన్ 1న ఇళ్లవద్దనే
## పింఛన్ ఇవ్వాలి
టీడీపీ సీనియర్ నేత దేవినేని డిమాండ్

- వివరాలు 8 పేజీలో..

జగన్ అండతోనే
## సీఎస్ భూ దోపిడీ
తక్షణమే విచారణ జరిపించాలి: బొండా ఉమా

- వివరాలు 3 పేజీలో..

చంద్రబాబు ఆరోగ్యంపై
## వైసీపీ నేతల అసత్య ప్రచారం
చర్యలు తీసుకోవాలని డీజీపీకి వర్ల రామయ్య లేఖ



3

# కౌంటింగ్‌కు సమాయత్తం!

- ప్రధాన ఎన్నికల ఏజెంట్లకు టీడీపీ విస్తృత శిక్షణ
- విధి విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తర్ఫీదు
- కేంద్ర కార్యాలయం నుంచి జూమ్ సమావేశం



అమరావతి (చైతన్య రథం): సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు తెలుగుదేశం పూర్తిస్థాయిలో సమాయత్తమవుతోంది. ప్రధాన ఎన్నికల ఏజెంట్ల ఎంపిక కసరత్తు పూర్తిచేసిన టీడీపీ.. సోమవారం వారికి విస్తృత శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి జూమ్ మీటింగ్ ద్వారా ఓట్ల లెక్కింపుకు సంబంధించి పార్టీ ఏజెంటుగా అనుసరించాల్సిన విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై విస్తృత స్థాయి అవగాహన కల్పించారు.గంటన్నరపాటు సాగిన అవగాహనా కార్యక్రమంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడి ఆదేశాలతో ప్రత్యేకంగా నియమితులైన ఇద్దరు నిపుణులు.. ప్రధాన ఎన్నకల ఏజెంట్లకు అవగాహన కలిగించారు. ఏజెంట్లకున్న సందేహాలు, అనుమానాలను నివృత్తి చేశారు.

కౌంటింగ్ ఏజెంట్ల సంఖ్య మరియు అర్హతలు, కౌంటింగ్ టేబుళ్లను అమర్చే పద్ధతి, రిటర్నింగ్ అధికారి బాధ్యతలు, అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్ల పాత్ర, పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు, ఈవీఎంలలోని ఓట్ల లెక్కింపు, ఎలక్ట్రానిక్ పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు, వీవీ ప్యాట్ల లెక్కింపు, కౌంటింగ్‌లో ఎదురయ్యే సమస్యలు,ఫలితాల పరిశీలన, ఫలితాల నమోదు, రీకౌంటింగ్‌లకు సంబంధించిన విషయాలను ఈ శిక్షణ కార్యక్రమంలో సమగ్రంగా చర్చించారు. ఒక్కో అసెంబ్లీ నియోజక వరానికి ఒక్కో ప్రధాన ఎన్నికల ఏజెంటు, ఒక్కో పార్లమెంట్ నియోజక వర్గానికి ఒకరు చొప్పున మొత్తంగా 200మంది ప్రధాన ఎన్నికల ఏజెంట్లు ఉంటారు.

## కౌంటింగ్ ఏజెంట్ల సంఖ్య -అర్హత

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కౌంటింగ్ హాల్‌లో సాధారణంగా ఉండే 14 కౌంటింగ్ టేబుళ్లకు, రిటర్నింగ్ అధికారి టేబుల్‌కు, ఫలితాలకు కంప్యూటర్లలో డేటా ఎంటర్ చేసే టేబుళ్లకు... ఒకొక్కరు చొప్పున మొత్తం 16మంది కౌంటింగ్ ఏజెంట్లను అభ్యర్థి నియమించుకోవచ్చు.

పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు ఏర్పాటు చేసే టేబుళ్లకు కూడా ఒక్కొక్కరు చొప్పున కౌంటింగ్ ఏజెంట్లను పెట్టుకొవచ్చు.

18 ఏళ్లు దాటిన ఎవరినైనా ఏజెంటుగా నియమించుకోవచ్చు. ఇతర ఎటువంటి అర్హతలను ఎన్నికల సంఘం నిర్దేశించలేదు.

పోలీస్ కేసులు ఉన్నవారిని ఏజెంటుగా నియమించకూడదన్న నిబంధనేదీ లేదు.

కౌంటింగ్ తేదీకి కనీసం వారంముందు రిటర్నింగ్ అధికార్లు కౌంటింగ్ జరిపే స్థలం, తేది, సమయం రాత పూర్వకంగా అభ్యర్థికి తెలియజేయాలి.

కౌంటింగ్ తేదికి కనీసం మూడు రోజుల ముందు అభ్యర్థి కౌంటింగ్ ఏజెంట్ల జాబితాను ఫోటోలతో పాటు ఫారమ్ -18లో అందజేయాల్సి ఉంటుంది.

ప్రతి కౌంటింగ్ కేంద్రానికీ మూడంచెల భద్రత కల్పిస్తారు. కౌంటింగ్ కేంద్రానికి 100 మీటర్లకు అవల రాష్ట్ర పోలీసులు, కేంద్రం మెయిన్ గేట్ వద్ద ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు, ప్రధాన ద్వారం వద్ద కేంద్ర బలగాలు మోహరిస్తాయి.

## కౌంటింగ్‌కు హాజరు..

ఫారమ్ -18 పత్రం, రిటర్నింగ్ అధికారి ఇచ్చిన ఐడీ కార్డు, పెన్నులు, కాగితాలు, ఫామ్-17 (సి) పత్రాలతో కౌంటింగ్ సమయానికి కనీసం గంటముందు ప్రతి కౌంటింగ్ ఏజెంట్ హాజరు కావాలి. అలస్యంగా వచ్చిన వారిని అనుమతించరు.

కౌంటింగ్ ఏజెంట్లు, సెల్‌ఫోన్, ఇతర వస్తువులు తీసుకువెళ్లకూడదు. పొగత్రాగుట నిషిద్ధం.

## సిబ్బంది నియామకం

ప్రతి కౌంటింగ్ టెబుల్‌కు గెజిటెడ్ హోదా కలిగిన ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక గ్రూప్ డి ఉద్యోగి, కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారు.

ప్రతి పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ టెబుల్‌కు ఒక అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి,గెజిటెడ్ హోదా కలిగిన ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు, కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారు.

కౌంట్ అధికారుల నియామకాన్ని సాఫ్ట్‌వేర్ ద్వారా యాదృచ్ఛికీకరణ (ర్యాండమైజేషన్) పద్ధతిలో చేపడతారు. దీన్ని కేంద్ర అబ్జర్వర్ క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి చెందాలి.

ఎవరిని ఏ టేబుల్‌కు నియమించాలి అనేది అబ్జర్వర్ సమక్షంలో రిటర్నింగ్ అధికారి కౌంటింగ్ రోజు ఉదయం ఐదుగంటలకు నిర్ణయిస్తారు. సాఫ్ట్‌వేర్ ద్వారా లేదా అబ్జర్వర్ ద్వారా ఇది జరగాలి.

## ఓట్ల లెక్కింపు

నిర్దిష్ట సమయానికి రిటర్నింగ్ అధికారి మొదటిగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు మొదలుపెడతారు. 30 నిముషాల తరువాత ఈవీఎంల కౌంటింగ్ మొదలు పెడతారు. రెండూ పక్కపక్కన జరుగుతూ ఉంటాయి.

పోస్టల్ బ్యాలెట్లకు సంబంధించి... ఓటర్ డిక్లరేషన్ లేకపోయినా, డిక్లరేషన్‌పై ఓటర్ సంతకం చేయకపోయినా, డిక్లరేషన్‌పై నమోదు చేసిన బ్యాలెట్ నెంబర్ పోస్టల్ బ్యాలెట్‌తో కూడిన చిన్న కవర్(13 బి) పైన రాసిన బ్యాలెట్ నెంబర్‌కు విరుద్ధంగా ఉన్నా ఆ ఓటును ఇన్‌వ్యాలిడ్‌గా పరిగణించి తిరస్కరిస్తారు.

ఓటర్ డిక్లరేషన్‌పై గెజిటెడ్ ఆఫీసర్ సంతకం, వివరాలు ఉంటే సీలు లేకపోయినా, ఆ ఓటును తిరస్కరించకూడదు.

*పోస్టల్ బ్యాలెట్ తిరస్కరణకు కారణాలు:* ఎవరికీ ఓటు రికార్డు చేయకపోవడం/ఒకరికంటే ఎక్కువమంది ఓటు వేయడం/నకిలీ బ్యాలెట్ పేపర్ వాడకం/ బ్యాలెట్ పత్రం పూర్తిగా నలిగిపోవడం/ ఓటు ఎవరికి వేశారో స్పష్టత లేకపోవడం/ బ్యాలెట్‌పై రాతలు/ గుర్తుల ద్వారా ఓటర్‌ను గుర్తించగలడం.

కౌంటింగ్ చివరన అభ్యర్థుల మధ్య వచ్చిన ఓట్ల వ్యత్యాసం తిరస్కరణకు గురైన పోస్టల్ బ్యాలెట్లకన్నా తక్కువగావుంటే, రిటర్నింగ్ అధికారి తిరస్కరించిన పోస్టల్ బ్యాలెట్లను మరోకసారి పరిశీలించి తన నిర్ణయాన్ని రాత పూర్వకంగా నమోదు చేయాలి. అలాగే అబ్జర్వర్ కూడా తన అభిప్రాయాన్ని రాత పూర్వకంగా నమోదు చేయాలి.

పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తయిన తరువాత ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయో లెక్కించి ఫారమ్-20లో అభ్యర్థి వారీగా నమోదు చేస్తారు.

(మిగతా వివరాలు రేపటి సంచికలో)

## మాజీ మంత్రి సీతాదేవి మృతికి చంద్రబాబు సంతాపం

అమరావతి: మాజీమంత్రి, విజయ డెయిరీ డైరెక్టర్ ఎర్నేని సీతాదేవి మృతికి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. రెండు పర్యాయాలు శాసనసభ్యురాలిగా ఎన్నికైన సీతాదేవి, విద్యాశాఖ మంత్రిగా తనదైన ముద్ర వేశారని అన్నారు. సీతాదేవి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని చంద్రబాబు ప్రకటించారు. సీతాదేవి సోమవారం హైదరాబాద్‌లో గుండెపోటుతో మృతి చెందారు. సీతాదేవి స్వస్థలం కైకలూరు మండలం కోడూరు. ఆమె మృతదేహాన్ని స్వగ్రామం తరలించారు. ముదినేపల్లి నుంచి అమె రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అలాగే ఎన్టీఆర్ కేబినెట్‌లో విద్యాశాఖ మంత్రిగా కూడా పనిచేశారు.

## అన్న ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించుకుందాం

### టీడీపీ శ్రేణులకు అచ్చెన్నాయుడు పిలుపు



అమరావతి(చైతన్యరథం): తెలుగువారి ఆత్మ గౌరవ ప్రతీక, తెలుగు ప్రజల ఆరాధ్య నాయకుడు అన్న ఎన్టీఆర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించాలని టీడీపీ శ్రేణులకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అన్న నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి పేదలకు కూడు, గుడ్డ, గూడును అందించిన మహనీయులు ఎన్టీఆర్ అన్నారు. ఈ నెల 28వ తేదీ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించిందన్నారు. జయంతి వేడుక ల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు.

## సీఎస్ జవహర్‌రెడ్డిపై సీబీఐతో విచారణ

### తక్షణమే బదిలీ చేయాలి

- అధికారాన్ని అడ్డుం పెట్టుకొని అవినీతికి పాల్పడ్డ సీఎస్
- స్వేచ్ఛగా కౌంటింగ్ కొనసాగడంపై అనుమానాలు
- సీఈసీకి టీడీపీ ఎంపీ కనకమేడల లేఖ



అమరావతి,చైతన్యరథం: ఉన్నతమైన పదవిలో ఉండి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న సీఎస్ జవహర్‌రెడ్డిపై సీబీఐతో విచారణ జరిపించాలని టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు. అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్న జవహర్‌రెడ్డి సీఎస్‌గా కొనసాగితే కౌంటింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా సాగుతుందనే నమ్మకం ప్రతిపక్ష పార్టీలకు లేదని, కావున వెంటనే ఆయన్ను బదిలీ చేయాలని కోరారు. ఈమేరకు సోమవారం చీఫ్ ఎలక్షన్ కమిషనర్(సీఈసీ)కి లేఖ రాశారు. సీఎస్ జవహర్‌రెడ్డి తీరుపై గతంలోనే తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు రెండు సార్లు లేఖలు రాశారని సీఈసీకి గుర్తు చేశారు. ఎన్నికల నిబంధనావళిని అతిక్రమిస్తూ జవహర్‌రెడ్డి అనేక అక్రమాలకు పాల్పడ్డారని, వైసీపీ అనుకూల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారని, వైసీపీతో అంటకాగుతూ అవినీతి ఆరోపణల్లో కేసులు ఎదుర్కొంటున్న అనేక మంది అధికారులపై కేసులు ఎత్తివేశారని, ఈ విషయాలను ఇప్పటికే ఈసీ దృష్టికి తీసుకొచ్చామని అన్నారు. వైజాగ్ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ జవహర్‌రెడ్డిపైన అవినీతి ఆరోపణలు చేశారన్నారు. జవహర్ రెడ్డి ప్రభుత్వంలో ఉంటూ అసైన్డ్ భూముల కొనుగోలుకు సంబంధించిన జీవో రాబోతోందని ముందే తెలుసుకొని...తన కుమారుడు, తన బినామీల చేత 800 ఎకరాలు కొనిపించారని, ఇదో పెద్ద కుంభకోణమని మూర్తి యాదవ్ ఆరోపించారని చెప్పారు. అసైన్డ్ భూములు అమ్మకాలకు సంబంధించి జీవో నెంబర్ 596 వస్తుందని తెలియని అమాయకులను మోసగించి సీఎస్ జవహర్‌రెడ్డి తన కుమారుడు, బినామీల చేత భూములు కొనిపించారని, ఇది పూర్తిగా అధికార దుర్వినియోగమేమని, సీఎస్ అవినీతికి పాల్పడ్డారని అన్నారు. మూర్తి యాదవ్‌కు లీగల్ నోటీసులు ఇస్తానంటూ జవహర్‌రెడ్డి బెదిరించే ప్రయత్నం చేశారని, కానీ తన దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని, సీబీఐతో గానీ, సిట్టింగ్ జడ్జితో గానీ విచారణ జరిపిస్తే సాక్ష్యాధారాలతో సహా తాను నిరూపిస్తానని మూర్తి యాదవ్ ఛాలెంజ్ చేశారని చెప్పారు. మూర్తి యాదవ్ గౌరవప్రదమైన స్థానంలో.. వైజాగ్ కార్పొరేటర్‌గా ఉన్నారని, ఆయన ఆరోపణలను కచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ఎన్నికల నిబంధనావళిని ఉల్లంఘించి అన్ని రకాల అక్రమాలకు పాల్పడ్డ జవహర్‌రెడ్డి సీఎస్‌గా కొనసాగితే కౌంటింగ్ ప్రక్రియ సాఫీగా, స్వేచ్ఛగా జరుగుతుందనే నమ్మకం లేదన్నారు. ఆయనపై సీబీఐతో విచారణ జరిపించడంతోపాటు వెనువెంటనే బదిలీ చేయాలని కనకమేడల రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు.

చైతన్యరథం

# రక్తమోడిన రహదారులు

## వేరువేరు ప్రమాదాల్లో 9 మంది మృతి





రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాల్లో సోమవారం జరిగిన మూడు రోడ్డు ప్రమాదాల్లో 9 మంది మృతి చెందారు. పలువురు గాయ పడ్డారు. తిరుపతి జిల్లాలో సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చంద్రగిరి మండలం ఎం.కొంగరవారిపల్లి వద్ద పూతల పట్టు నాయుడుపేట జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. నెల్లూరు నుంచి తమిళ నాడులోని వేలూరుకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుదుని దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో నెల్లూరు జిల్లా ఇందుకూరు పేట మండలం నరసాపురం గ్రామానికి చెందిన శేషయ్య ఆయన భార్య జయంతి, వారి బంధువు పద్మమ్మతోపాటు కారు డ్రైవర్ సమీర్ మృతి చెందారు.

కృష్ణా జిల్లా బాపులపాడు మండలంలో చోటు చేసుకున్న మరో ఘటనలో నలుగురు మృతి చెందారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నుంచి తమిళనాడు వెళ్తున్న కారు చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిపై అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని అవతలి వైపు వెళ్తున్న లారీపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కార్లో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడి కక్కడే మృతిచెందారు. మృతులను స్వామినాథన్ (35), రాకేశ్(12), రాధా ప్రియా (10), గోపి(31)గా గుర్తిం చారు. తీవ్ర గాయాలైన మరొకరిని విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



### లోయలో పడ్డ ఆటో

పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం వంబరిల్లి ఘాట్ రోడ్డులో ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా.. 16 మంది గిరిజనులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. ఘాట్‌రోడ్డు ఎక్కుతున్న సమయంలో ఆటో అదుపు తప్పి పక్కనే ఉన్న లోయలో పడిపోయింది. ఆటో నుజ్జునుజ్జయింది. బాధితులంతా సీతం పేట సంత పూర్తి చేసుకొని తిరిగి ఇంటికివెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

ఘటన విషయం తెలుసుకున్న స్థానికులు లోయలోకి దిగి క్షతగాత్రులను బయటకు తీసి, సీతంపేట ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. ప్రథమచికిత్స అనంతరం 10 మందిని శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. సంఘటన స్థలం, ఆస్పత్రి వద్ద క్షతగాత్రులు, బాధితుల కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. సీతంపేట పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితులను పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గం కూటమి అభ్యర్థి నిమ్మక జయకృష్ణ పరామర్శించారు.

### మరో ఘటనలో కారు దగ్ధం..

తిరుపతి జిల్లా చంద్రగిరి మండల పరిధిలోని సి. మల్లవరం వద్ద జాతీయ రహదారిపై మరో ప్రమాదం చోటుచేసుకుంది. కారు అదుపుతప్పి డివైడరును ఢీకొని అవతలి వైపు రోడ్డుపైకి దూసుకెళ్లింది. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో వాహనం పూర్తిగా దగ్ధ మైంది.

కారులోని ఇద్దరు ప్రయాణికులు అప్రమత్తమై వెంటనే బయటకు రావడంతో ప్రాణాపాయం తప్పిం ది. ఇద్దరికీ స్వల్ప గాయాలు కావడంతో ఆస్పత్రికి తర లించారు. తిరుపతి నుంచి చంద్రగిరి వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

### చంద్రబాబు దిగ్భ్రాంతి



అమరావతి: రాష్ట్రంలో వేరువేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 9 మంది మృతి చెందడంపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా ఎం.కొంగవరం, కృష్ణాజిల్లా కోడూరుపాడు, కాకినాడ జిల్లా రాయవరం వద్ద జరిగిన ప్రమాదాలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించేందుకు అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# జగన్ అండతోనే సీఎస్ రూ.2వేల కోట్ల భూ దోపిడీ

## తక్షణమే విచారణ జరిపించాలని బొండా ఉమా డిమాండ్



అమరావతి: విశాఖ పరిసరాల్లో రూ.2వేల కోట్ల విలువైన భూ కుంభకోణం సీఎం జగన్, ఆయన బంధువుల కనుసన్నల్లోనే జరిగిందని టీడీపీ సీనియర్ నేత బొండా ఉమామహేశ్వరరావు ఆరోపించారు. విజయవాడలో సోమవారం బొండా ఉమా విలేకరులతో మాట్లాడుతూ జగన్ అండతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జవహర్ రెడ్డి, ఆయన కుమారుడు, తాడేపల్లి పెద్దలు కలిసి ఈ భూ దోపిడీకి పాల్పడ్డారన్నారు. భోగాపురం మండలంలో జరిగిన ఈ భూ కుంభకోణంపై కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జీవో 596 ద్వారా డీఫామ్ పట్టాలను కొట్టేస్తున్న తీరు స్పష్టంగా ఉంటే సీఎస్ ఎందుకు విచారణ కోరట్లేదని ప్రశ్నించారు. పెద్ద కుంభకోణం కాబట్టి సీఎస్ జవహర్ రెడ్డిని బాధ్యతల నుంచి తప్పించి అవసరమైతే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బొండా ఉమ డిమాండ్ చేశారు.

ఎన్నికల సమయంలో అధికార దుర్వినియోగం తీరుపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కి అనేక సార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. సీఈఓ స్పందన సరిగా లేదు కాబట్టి.. సీఎస్ అక్రమాలపై ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నాం. ఉత్తరాంధ్రలో పెద్ద ఎత్తున జరిగిన భూ దోపిడీలో సీఎస్ ప్రమేయంపై ఆధారాలున్నా.. జవహర్‌రెడ్డి రాజకీయ నాయకుడిలా మాట్లాడుతున్నారు. డీ ఫామ్ పట్టాలన్నింటినీ సీజ్ చేసి కలెక్టర్ సహా, సంబంధిత అధికారులందరిపైనా విచారణ జరగాలి. ఆధారాలతో ఆరోపణలు చేస్తే.. విచారణ కోరకుండా, ఆరోపణలు చేసిన వారిని సీఎస్ బెదిరిస్తున్నారు. జవహర్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మా ఆరోపణలపై శ్వేతపత్రం విడుదల చేయాలి. జవహర్ రెడ్డి వ్యవహార శైలిపై కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేస్తున్నామని బొండా ఉమ తెలిపారు.

# చంద్రబాబు ఆరోగ్యంపై వైసీపీ నేతల అసత్య ప్రచారం

## చర్యలు తీసుకోవాలని డీజీపీకి వర్ల రామయ్య లేఖ

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోగ్యంపై తప్పుడు ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు సోమవారం వర్ల రామయ్య లేఖ రాశారు. వైసీపీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ సజ్జల భార్గవ్ రెడ్డి ఆదేశాల మేరకు వారి అనుచరులు ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. చంద్రబాబు క్యాన్సర్‌తో భాదపడుతున్నారని, అది మూడో దశలో ఉందని ఎక్స్(ట్విటర్)లో పోస్టు పెట్టడంపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. చికిత్స కోసమే చంద్రబాబు అమెరికా వెళ్లారని వైసీపీ నాయకుడు వర్రా రవీంద్రరెడ్డి ఎక్స్‌లో పెట్టిన పోస్ట్‌పై వర్ల ధ్వజమెత్తారు. ఇటువంటి తప్పుడు సమాచారం ప్రచారం సజ్జల భార్గవ్ రెడ్డి నేతృత్వంలో సోషల్ మీడియాకు అలవాటుగా మారిందని మండిపడ్డారు. తమ అధినేత ప్రతిష్ఠను కించపరిచేలా ఉద్దేశపూర్వకంగా పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. దీనిపై వెంటనే ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి వర్రా రవీంద్రరెడ్డి, సజ్జల భార్గవ్ రెడ్డిపై క్రిమినల్ కేసులు పెట్టాలని లేఖలో కోరారు. గతంలోనూ టీడీపీ అధినేత చంద్రబాబుపై అసత్య ప్రచారాలు చేశారంటూ ఎన్నికల సంఘాన్ని వర్ల రామయ్య ఆశ్రయించారు. పరిశీలించిన ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని ఏపీ సీఐడీని ఆదేశించింది. దీంతో సజ్జల భార్గవ్‌పై పలు ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదైంది. అయినా భార్గవ్‌లో మార్పు రాలేదని వర్ల విమర్శించారు.



# పోలింగ్‌కు ముందు ఓటర్లకు డబ్బు పంపిణీ

## మంత్రి కాకాణి అనుచరులపై కేసు

నెల్లూరు: ఎన్నికల సందర్భంగా నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రి కాకాణి అరాచకాలు బయటకు వస్తున్నాయి. వైసీపీ శ్రేణులు ఎన్నికలకు రెండ్రోజుల ముందు ఓటర్లకి పెద్దఎత్తున డబ్బులు పంపిణీ చేసిన వీడియోలు వైరల్‌గా మారాయి. ఈ తతంగమంతా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అధ్వర్యంలో ఆయన అనుచరుల పర్యవేక్షణలో కొనసాగింది. వరిగొండలో నగదు పంపిణీ చేస్తున్న వీడియోలు బయటకు రావడంతో జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన ఏడుగురు వైసీపీ నేతలపై కేసు నమోదైంది. దీంతో మంత్రి కాకాణి ఎన్నికల అధికారులపై మాటల దాడికి దిగారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించలేదంటూ వారిపైనే ఆరోపణలు చేశారు.



చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# కొత్తచట్టమె కొంపముంచెన్!

చిన్న అబద్ధం.. మనిషిని అందమైన తోటనుంచి అడవిలోకి నెడుతుంది. ఒకే ఒక్క నిజం.. మనిషిని పాతాళం నుంచి పర్వత శిఖరాగ్రానికి చేరుస్తుంది. బతుకును బాగు చేసుకోవడానికి పెద్దలు చెప్పిన సద్దిమూటలాంటి మాటిది!

ఆ సద్దిమూట సారాంశమే -సార్వత్రిక ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేస్తోందంటే నమ్మగలమా? కాని -నమ్మితీరాలంటున్నారు ప్రచారపర్వంలో చివరి అంకాన్ని కాస్త లోతుగా విశ్లేషిస్తున్న రాజకీయ నిపుణులు. ఐదేళ్లుగా చెప్పీ చెప్పీ.. అబద్ధాన్ని పార్టీ సిద్ధాంతం చేసుకున్న వైసీపీ అందమైన ఆంధ్ర తోటనుంచి అడవుల బాట పట్టబోతూ కూడా గెలుపుమాట ఎందుకు మాట్లాడుతోంది? శిఖరాగ్రం నుంచి పాతాళానికి జారిపోతూ కూడా -వైనాట్ వన్ సెవెంటీ ఫైవ్ అని ఎలా అనగలుగుతుంది? గెలుపు మబ్బులు దూదిపింజెల్లా ఎగిరిపోతున్న సమయంలోనూ.. దేశం విస్తుబోయే విధంగా మనం గెలుస్తున్నామని జగన్ ఎలా అనగలిగాడు? సార్వత్రిక ఎన్నికలకు పోటెత్తిన ఓటర్లే.. బూత్‌ల బయటికొచ్చి చూపుడు వేలిమీదున్న చుక్క సాక్షిగా వైసీపీ పనైపోయిందని బహిరంగంగా ప్రకటించినా.. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ఎక్కడ చేయాలి? ఎప్పుడు చేయాలి? ఎలా చేయాలి? అంటూ వైసీపీ దాంబికాలకు ఎందుకు పోతోంది? ఫ్యాను 'గాలి' చుట్టూ పచ్చి అబద్ధాలు పేర్చడానికి ఒక కారణం -కౌంటింగు వరకూనైనా ఎన్నికల ఏజెంట్లను నిలుపుకోవాలనుకోవడం. రెండో కారణం.. -అబద్ధాలు చెప్పీచెప్పీ నిజాలను నమ్మలేని పరిస్థితికి రావడం!

పోలింగుకు వారం ముందు.. ప్రచార ఘట్టంలోని ఓ కీలకాంశం -ఎవరి పక్షాన నిలబడాలో ప్రజాపక్షం ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవడానికి అవకాశమిచ్చిందన్నది విజ్ఞుల తాజా విశ్లేషణ. ఆ అంశమే -భూచట్టం! జగన్ సర్కారు తన స్వార్థం కోసం చడీచప్పుడు లేకుండా తెచ్చిన కొత్త చట్టం అత్యంత ప్రమాదకరమన్నది ప్రచారంలో విపక్ష నాయకుడు చేసిన వాదన. ప్రభుత్వ భరోసా కల్పిస్తూ.. ప్రజలకు తమ భూములపై హక్కుభుక్తం కల్పించడానికి తెచ్చిన సంస్కరణాత్మక చట్టమని పాలకపక్ష నేత జగన్ చెప్పిన మాట. చట్టంలోని ప్రమాదకరమైన అంశాలను లోతుగా వివరిస్తూనే.. అధికారంలోకి రాగానే 'రాక్షస చట్టాన్ని' రద్దు చేస్తానంటూ విపక్షనేత చంద్రబాబు నిజాయితీగా ప్రకటించారు. ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే అంశాలు ఏమున్నాయో సామాన్య పరిభాషలో చంద్రబాబు చెప్తూ.. చట్టాన్ని అడ్డుకోకపోతే సంభవించే పరిణామాలు ఎంత తీవ్రమో ఆయన ఉపన్యాసాల్లో స్పష్టం చేశారు. ప్రమాదం నుంచి ప్రజలను రక్షించాలన్న తపన కనిపించింది అక్కడే. అయితే, కొత్త చట్టంతో ప్రజలకు ఒరిగేదేంటి? చేకూరే మేలేంటో? వివరిస్తూ.. విపక్షాలు లేవనెత్తిన సవాలక్ష అనుమానాలను నివృత్తి చేయడంలో సీఎం జగన్ పూర్తిగా విఫలమయ్యారు.

'మీ భూమి.. తెల్లారేసరికి వేరొకరి పేరిట మారిపోవచ్చు. భూయాజమాన్య వివాదాలపై అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు తప్ప, సివిల్ కోర్టులకు అధికారం ఉండదు. ఆన్‌లైన్‌లో మారిపోయే భూహక్కులు 90 రోజుల్లోగా తెలుసుకోకపోతే.. యాజమాన్య హక్కు వదులు కోవడమే. పట్టాదారు పాస్‌బుక్, అడంగల్ లాంటి రెవెన్యూ రికార్డులు పనికి రావు. చిన్న, సన్నకారు రైతుల దగ్గర్నుంచి భూములను చట్ట ప్రకారం కొట్టేయడానికి వైసీపీ ప్రభుత్వం వేసిన ఎత్తుగడ' అన్న విపక్ష వాదనకు పాలకపక్షం దగ్గర సమాధానం కరవైంది. పైగా.. ఐదేళ్లుగా అబద్ధాలను నమ్మి దగాపడిన జనం.. జగన్ మాటను విశ్వసించే పరిస్థితి లేకపోవడం వైసీపీని ముంచేసింది. పాలక ప్రతిపక్ష నేతలు చేస్తోన్న వాదనల్లో ఏది నిజం?.. ఏది అబద్ధం? అన్నది నిశితంగా గమనిస్తూ వచ్చారు జనం. పాలక ప్రతిపక్షాల మధ్య సాగిన సంవాదమే... ప్రజలు ఒక నిర్ణయానికి రావడానికి బలంగా పనిచేసిన అంశమని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆదినుంచీ సాగిన ప్రచార పర్వం ఒక ఎత్తు.. భూచట్టం చుట్టూ సాగిన సంవాదం మరో ఎత్తు అంటూనే.. కొత్తచట్టం చుట్టూ జగన్ పేర్చుకొచ్చిన కుట్రే.. ప్రజాపక్షం కూటమివైపు నిలబడాలన్న నిశ్చితాభిప్రాయానికి వచ్చేలా చేసిందని విశ్లేషకులు అంటున్నారు. ఎన్నికల ఫలితాలలో కూటమి ప్రభంజనం అనూహ్యమే అయితే.. ఆ గెలుపునకు భూచట్టం పునాది రాయి అవుతుంది. అదే చట్టం.. వైసీపీ ఓటమికి సమాధి రాయి అవుతుంది. ఇందులో ఎలాంటి సందేహాలు అక్కర్లేదు అంటున్నారు విశ్లేషకులు.

కేంద్రం వత్తిడిమేరకే చట్టం చేశామని కొంతసేపు, నీతిఆయోగ్ సిఫారసుతోనే అమల్లోకి తెచ్చామని మరోసారి.. నాటకాలాడుతూ వచ్చిన ప్రభుత్వ పెద్దల మాటలు బూటకాలని జనం బలంగా నమ్మారు. అందుకే -ఏ చట్టంతో జనాన్ని ముంచేద్దామనుకున్నారో అదే చట్టం వైసీపీని ముంచేయనుంది. హతవిధీ!!

## చివరి మాట



**పిన్నెల్లి ఈవీఎంను ధ్వంసం చేస్తే 13నే ఎందుకు కేసు నమోదు చేయలేదు: పేర్ని నాని ప్రశ్న**



కామన్‌మేన్: పేర్నీ..!! పిన్నెల్లిని అరెస్ట్ చేయమని ఈసీ ఆదేశించగానే.. ఈ ప్రశ్న అప్పుడెందుకు వేయలేదు? ఈసీ ఆదేశించగానే కాళ్లకు చక్రాలు కట్టుకుని రెండో కంటికి తెలీకుండా పిన్నెల్లి ఎందుకు పారిపోయాడు? తప్పు చేయని పెద్దమనిషి పారిపోవాల్సిన అగత్యమేమొచ్చింది? నానా పిల్లిమొగ్గలేసి హైకోర్టునుంచి ముందస్తు బెయిల్ తెచ్చుకున్న తరువాతైనా.. కలుగులోంచి పిల్లి బయటకు ఎందుకు రావట్లేదూ! పోనీ, మీరన్నట్టు ఉన్నదున్నట్టుగా కేసు నమోదుచేసివుంటే.. అంతకు తెగించిన వ్యక్తికి భూమ్మీద నూకలుండేవా? పాలకపక్షం ఎమ్మెల్యే పిన్నెల్లికి వ్యతిరేకంగా పోలీసులు చర్య తీసుకునే సాహసం చేస్తారా? జగను భక్త పోలీసులు ఎవ్వరైనా అంతటి మహాపరాధానికి ఒడిగట్టగలరా? పోలింగు ఆగినట్టు ప్రిసైడింగ్ ఆఫీసర్ లాగ్‌బుక్‌లో రాసే ధైర్యం చేస్తారా? డీజీపీకి సిట్ ఇచ్చిన నివేదికలో పిన్నెల్లి ప్రస్తావన లేకుండా చేసింది వైసీపీ కాదా? ఖర్మగాలి వీడియో బయటకు వచ్చింది కనుక జాలి కబుర్లు చెప్తున్నారు. లేదంటే.. మీ అసలు స్వరూపం ఇలా ఉండి ఉండేదా? ఇన్ని ప్రశ్నలకు ఒక్క సమాధానమైనా చెప్పగలవా.. పేర్నీ.!!

ఎన్టీఆర్ 101వ జయంత్యుత్సవాల సందర్భంగా..

# ఆత్మగౌరవానికి ఆయనే ప్రతీక

**బహుముఖ ప్రజ్ఞతో యుగపురుషుడు, శకపురుషుడుగా పేరుగాంచారు. సినిమారంగం, రాజకీయ రంగంలో ఉన్నప్పుడే కాదు.. తన తదనంతరం కూడా తన ముద్ర కొనసాగేలా చేయగలగడం ఒక్క ఎన్టీఆర్‌కే సాధ్యమైంది. తెలుగుదేశం పార్టీని స్థాపించి 1983 జనవరి 9న తొలి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రజల మధ్య ప్రమాణ స్వీకారం చేసే సాంప్రదాయానికి శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే.**



మన్నవ సుబ్బారావు

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లంటూ పేదరికం లేని సమాజానికి బాటలు వేసిన కారణజన్ముడు ఎన్టీఆర్. సినీ రంగంలో అద్భుతాలు సృష్టించి, రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేశారు. కృష్ణా జిల్లా నిమ్మకూరు గ్రామంలో వెంకటరావమ్మ, లక్ష్మయ్య చౌదరి దంపతులకు 1923, మే 28న ఎన్టీఆర్ జన్మించారు. సామాన్య కుటుంబంలో జన్మించి కృషి, పట్టుదలతో అంచెలంచెలుగా ఎదిగి ఎందరికో మార్గదర్శకుడిగా నిలిచారు. యావత్ తెలుగుజాతి గుండెచప్పుడు అయ్యారు. ఆయన దివ్యమోహన రూపం సాంఘిక, పౌరాణిక, జానపద చలన చిత్రాల్లో, తాను పోషించిన పాత్రల ద్వారా ఎందరికో స్ఫూర్తి నివ్వడమేగాక, తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచారు. తెలుగు భాష తియ్యందనాన్ని, గొప్పతనాన్ని వాటి చెప్పే తెలుగు పలుకులను తన వాక్పటిమతో కొత్తపుంతలు తొక్కించారు. కళ కళ కోసం కాదు ప్రజా శ్రేయస్సు కోసం అని త్రికరణ శుద్ధిగా విశ్వసించి తదనుగుణంగా నడుచుకున్న ఏకైక కథానాయకుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు.

ఆత్మగౌరవ నినాదంతో రాజకీయాల్లోకి ప్రవేశించి, అపరిమితమైన ఆత్మవిశ్వాసంతో ఢిల్లీ గద్దెతో మడమ తిప్పని పోరాటం చేశారు. తెలుగు జాతిలో ఒక మహత్తర రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చి తెలుగువారి పౌరుషాన్ని దశదిశలా చాటారు. అప్పటిదాకా మదరాసీలుగా పిలవబడుతున్న తెలుగు జాతికి ప్రత్యేకమైన గుర్తింపుతోపాటు తెలుగు జాతిని సగర్వంగా ప్రపంచానికి పరిచయం చేశారు. తనను అభిమానించే వారికి ఏదైనా చేయాలన్న తలపుతో రాజకీయ రంగప్రవేశం చేసిన ఎన్టీఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకొని తిరుగులేని నాయకుడిగా ఎదిగారు. తన పాలనలో పలు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి బడుగు, బలహీన వర్గాల వారి అభివృద్ధికి పాటుపడ్డారు. ఆయన ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలు ఇప్పటికీ పేరుమార్చి కొనసాగిస్తూనే ఉన్నారు.

బహుముఖ ప్రజ్ఞతో యుగపురుషుడు, శకపురుషుడుగా పేరుగాంచారు. సినిమారంగం, రాజకీయ రంగంలో ఉన్నప్పుడే కాదు.. తన తదనంతరం కూడా తన ముద్ర కొనసాగేలా చేయగలగడం ఒక్క ఎన్టీఆర్‌కే సాధ్యమైంది. తెలుగుదేశం పార్టీని స్థాపించి యువతకు, విద్యావంతులకు పెద్దపీట వేశారు. 294 స్థానాలుగల అసెంబ్లీలో 202 స్థానాల్లో తెలుగుదేశం అభ్యర్థులు విజయఢంకా మోగించారు. 1983 జనవరి 9న అన్న ఎన్టీఆర్ తొలి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. అప్పటివరకు ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం నాలుగు గోడల మధ్యే జరిగేది. ప్రజల మధ్య ప్రమాణ స్వీకారం చేసే సాంప్రదాయానికి శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే.

అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎన్టీఆర్‌ను అప్రజాస్వామికంగా గద్దె దించడంతో తిరుగుబాటు జెండా ఎగురవేశారు. ఆ క్లిష్ట సమయంలో చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్‌కు అండగాఉండి ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురికాకుండా కాపాడారు. ఒక ముఖ్యమంత్రి కోసం యావత్ దేశం స్పందించింది. దేశవ్యాప్తంగా ప్రజల నిరసనల హోరులో ఢిల్లీ పీఠం దద్దరిల్లింది. ఎన్టీఆర్ నెలరోజుల్లోనే తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు. ఇందిర హత్యతో దేశమంతా సానుభూతి పవనాలు వీచినా 35 స్థానాలు గెలుచుకుని పార్లమెంటులో తెలుగుదేశం ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించింది. ప్రజల కోసం, ప్రజల్లో కలిసి, ప్రజానేతగా ప్రజల్లో ఒకడిగా రామన్న సాగించిన పయనం ప్రభంజనమే. ప్రజాకర్షక పాలనతో, ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలనకు బాటలు వేసి భారత రాజకీయ చరిత్రలో సరికొత్త సంక్షేమ అధ్యాయానికి, పేదల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు.


తరతరాలుగా గ్రామాల్లో పెత్తనం చెలాయిస్తూ ప్రజలను పీడిస్తున్న మున్సబు, కరణాలు, పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దు చేశారు. పాలనా వికేంద్రీకరణ ద్వారా ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేయడానికి మాండలిక వ్యవస్థను దేశంలోనే మొదటిసారిగా ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 9 శాతం రిజర్వేషన్లను కల్పించారు. మహిళల కోసం పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 20శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుంది. రూ.50కే హార్స్ పవర్ విద్యుత్, వృద్ధాప్య పెన్షన్, తెలుగు గంగ స్థాపన.. కిలో రూ.2కే బియ్యం, పేదలకు పక్కా ఇళ్లు, జనతా వస్త్రాల పథకం లాంటి అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు ఆయన తీసుకున్నారు.

జాతీయస్థాయిలో ప్రాంతీయ పార్టీలను ఎన్టీఆర్ ఒకతాటిపైకి తెచ్చి నేషనల్ ఫ్రంట్ ఏర్పాటుచేశారు. దానికి ఆయనే ఛైర్మన్‌గా వ్యవహరించారు. 1989లో తెలుగుదేశం ఓటమిపాలైనప్పటికీ ప్రతిపక్ష పార్టీగా తన బాధ్యతలను సమర్థంగా నిర్వహించింది. అధికారం కోసం ఎంతటి దారుణ, మారణ కాండలకైనా ఒడిగట్టడం అప్పటి కాంగ్రెస్ నైజం. ఈ దారుణాలపై ఎన్టీఆర్ అసెంబ్లీ లోపలా, బయట ఎండగట్టారు. దీంతో ప్రతిపక్ష నాయకుడు అని చూడకుండా ఎన్టీఆర్‌ను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారు. దీనిపై ఆగ్రహించిన ఎన్టీఆర్ కాంగ్రెస్‌ను అధికారంలోనుంచి దించేవరకు అసెంబ్లీలో అడుగు పెట్టనని భీషణ ప్రతిజ్ఞ చేశారు. ఈ పరిస్థితుల్లో అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుని బాధ్యతలు చంద్రబాబు పోషించారు. అప్పటివరకు ఉద్యమ రూపంలో ఉన్న పార్టీకి పటిష్టమైనన సంస్థాగత రూపాన్ని చంద్రబాబు తీసుకువచ్చారు. 1994లో తిరిగి ఎన్టీఆర్ ముఖ్యమంత్రి కావడానికి ఆయన గ్లామర్‌తో పాటు పార్టీ సంస్థాగత నిర్మాణం దోహదపడింది.

ప్రజా జీవితంలో, రాష్ట్ర రాజకీయాల్లో ప్రమాణాలు, విలువల గురించి చెప్పుకున్నప్పుడల్లా ప్రథమంగా గుర్తుకొచ్చేది ఆ మహోన్నత వ్యక్తే. భారత రాజకీయాలలో ప్రాంతీయ పార్టీల వ్యవస్థకు ప్రత్యేక స్థానాన్ని కల్పించిన చారిత్రక మూర్తిగా, తెలుగుదనపు తియ్యదనాన్ని జాతీయంగా, అంతర్జాతీయంగా చవిచూపించిన తెలుగు వల్లభునిగా చరిత్రలో నిలిచిపోయారు.

ఆయనొక తెలుగుతేజం. తెలుగుదనానికి నిలువెత్తు నిదర్శనం. సమున్నత వ్యక్తిత్వం, మహోన్నత మానవత్వం. తెలుగువారి ఖ్యాతిని దశదిశలా చాటిన యశస్సు. తెలుగుజాతి ఉన్నంతకాలం చరిత్ర పుటల్లో, జనం హృదయాల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయులే. అందుకే చరిత్రలో ఆయన స్థానం సుస్థిరం. ఆయన కీర్తి అజరామరం. ఇంతటి విశిష్ట లక్షణాలు కలిగిన ఒక మహానటుడు, మహానాయకుడిని కోల్పోవడం భారతదేశానికే తీరని లోటు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని తెలుగు ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి. ■

**తరతరాలుగా గ్రామాల్లో పెత్తనం చెలాయిస్తూ ప్రజలను పీడిస్తున్న మున్సబు, కరణాలు, పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దు చేశారు. పాలనా వికేంద్రీకరణ ద్వారా ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేయడానికి మాండలిక వ్యవస్థను దేశంలోనే మొదటిసారిగా ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 9 శాతం రిజర్వేషన్లను కల్పించారు.**



# ఎన్టీఆర్ చరిత్ర..
# భావితరాలకు భగవద్గీత!

**ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ప్రత్యేక వ్యాసం**

చరిత్ర సృష్టించేవారు, చారిత్రక అవసరాలు తీర్చే అద్భుత వ్యక్తులు యుగానికొక్కరే పుడతారు. చరిత్ర సృష్టించిన అలాంటి యుగపురుషుడే -నందమూరి తారక రామారావు. దేశ రాజకీయ చరిత్రలో ఎందరో రాజకీయ నాయకులు వస్తుంటారు, పోతుంటారు. కానీ అటు దేశస్థాయిలో, ఇటు రాష్ట్రస్థాయిలో ప్రజలు నేటికీ మరువని, ఎప్పటికీ మరువలేని మహా నాయకుడు ఎన్టీఆరే. సినిమా రంగంలోనూ తనదైన ప్రత్యేకత చాటుకొని తరాలపై చెరగని ముద్రవేశారు. సాటిలేని మేటి కళాకారుడిగా, అరుదైన రాజకీయ నాయకుడిగా పేరు ప్రతిష్టలు గడించడం ఎన్టీఆర్‌కే చెల్లింది. మరణించీ జీవిస్తూ కోట్లాది తెలుగు ప్రజల హృదిలో చిరస్మరణీయంగా నిలిచింది ఎన్టీఆరే. ఆయన తెలుగు జాతి గుండె చప్పుడు. తెలుగు నేల ఉన్నంత వరకూ నిలిచిపోయే మహోన్నత వ్యక్తి, సమ్మోహన శక్తి. ఆయన చరిత్ర అనన్య సామాన్యం, అనితరసాధ్యం. తెలుగుజాతి చరిత్రను తిరగరాసిన ఎన్టీఆర్ జీవితం భావితరాలకు భగవద్గీత. ఎన్టీఆర్ ఆత్మగౌరవ నినాదం తెలుగుజాతి గుండెల్లో జాతీయగీతంలా మార్మోగుతోంది.గత ఏడాది స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంత్యుత్స వాలు భారతదేశానికే పరిమితం కాకుండా అన్ని దేశాల్లో అంబరాన్నంటాయి.ఈ ఏడాది 2024 మే 28న ఎన్టీఆర్ 101వ జయంత్యుత్సవాలు జరుపు కొంటున్నారు. రాజకీయాల్లో ఉన్నది పుష్కరకాలమే అయినా ప్రజల మదిలో చెరగని ముద్రవేసిన ఎన్టీఆర్ ఖ్యాతిని ఆంగ్ల ప్రసార మాధ్యమాలు సైతం కొనియాడాయి. బ్రిటన్ వారపత్రిక 'ది ఎకనమిస్ట్' ప్రత్యేక సంకలనం 'ద బుక్ ఆఫ్ అచీవ్మెంట్స్'లో అన్నగారి జీవిత విశేషాల సమాహారం ముద్రితమైంది. ప్రపంచవ్యాప్తంగా 400మంది జీవిత విశేషాలను దానిలో ముద్రించగా, దక్షిణ భారతావనికి చెందిన ముగ్గురిలో ఎన్టీఆర్ ఒకరుగా నిలవడం తెలుగుజాతికి గర్వకారణం. మహా నటుడిగానే కాదు మహా నేతగా తెలుగు ప్రజల నీరాజనాలందుకున్నారు ఎన్టీఆర్. సామాన్య రైతు కుటుంబంలో జన్మించి సినీ వినీలాకాశంలో ధ్రువతారగా వెలుగొందారు. తన నటనా కౌశలంతో 300కు పైగా చిత్రాల్లో నటించి దేశవ్యాప్తంగా ప్రజల మనసులు కొల్లగొట్టారు. మూడున్నర దశాబ్దాల సుదీర్ఘ నట ప్రస్థానంలో ఎదురులేని రారాజుగా వెలుగొందారు. అందమైన రాముడిగా, కృష్ణుడు పాత్రలనే కాదు.. భీష్ముడు, బృహన్నలాంటి విభిన్న పాత్రలు పోషించారు. ఠీవీ, రాజసం ఉట్టిపడే దుర్యోధనుడు, రావణాసురుడులాంటి ప్రతినాయక పాత్రలూ పోషించి.. ఆయా పాత్రలకు జీవం పోశారు.

## దేశంలోనే అనితర సాధ్యమైన చరిత్ర సృష్టించిన ప్రజానాయకుడు!

విశ్వవిఖ్యాత నట సార్వభౌముడిగా, తెలుగు చలన చిత్ర రంగంలో మకుటంలేని మహారాజుగా వెలుగొందిన ఎన్టీఆర్ తన 60వ ఏట షష్టి పూర్తి సందర్భంగా తన జీవితాన్ని, తనను ఆదరించి ఇంతటివాడిని చేసిన తెలుగుప్రజల రుణం తీర్చుకొనేందుకు, తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, అప్పటి కాంగ్రెస్ దుష్ట పరిపాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి నవమాసాల దశలోనే ఆంధ్రప్రదేశ్ అధికార పీఠాన్ని అధిష్టించి కుటిల రాజకీయాలకు సమాధికట్టారు. నాలుగు దశాబ్దాల క్రితం తెలుగుదేశం పిలుస్తోంది.. రా కదలిరా! అంటూ ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపునకు తెలుగునేల పులకించింది. ఉప్పొంగి పోయింది. సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్లంటూ పార్టీ సిద్ధాంతాన్ని స్పష్టంగా ప్రకటించారు ఎన్టీఆర్. తెలుగుగడ్డ మీదనే కాదు.. యావత్ భారతదేశంలోనే అనితర సాధ్యమైన చరిత్ర సృష్టించిన ప్రజానాయకుడు. తెలుగు నేలను ఎంతోమంది సీఎంలు పరిపాలించారు.కానీ రాజకీయాల్లో, పరిపాలనలోను ఎన్టీఆర్ తనదైన శకాన్ని సృష్టించుకొన్నారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న దుర్వ్యవస్థలను రద్దు చేసి విప్లవాత్మక విధానాలను పరిపాలనలో పాదుకొల్పిన సమర్థ ప్రజానాయకుడు. తన పరిపాలన బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి పునాది కావాలని ఆలోచించిన ఆదర్శ నాయకుడు ఎన్టీఆర్. ఎక్కడ ఏ విపత్తు సంభవించినా ఆర్తులను ఆదుకోవడానికి ఊరూరా తిరిగి జోలెపట్టి ప్రజల నుండి విరాళాలు సేకరించి ప్రభుత్వానికి అందించిన సమాజ సేవకుడు. నైతిక విలువలకు ప్రాధాన్యతను పెంచి రాజకీయాలకు నూతన నిర్వచనమిచ్చిన మహిమాన్వితుడు ఎన్టీఆర్. ఆయన తీసుకొన్న నిర్ణయాలు, చేసిన ప్రతిపాదనలు ఆయనను గొప్ప రాజనీతిజ్ఞుడిగా నిలబెట్టాయి. రాష్ట్రాలకు దక్కవలసిన న్యాయమైన హక్కులు, నిధులు హరించివేసే అధికారం కేంద్రానికి లేదని, కేంద్రం మిథ్య అని ఆయన చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్త చర్చకు దారితీశాయి. 1983నుంచి రాజకీయం ఏసీ గదులు దాటి గుడిసెకు చేరింది. ప్రజాసంక్షేమం కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయనకు అధికారం అంటే విలాసం కాదు, బాధ్యత. క్రమశిక్షణ, క్రమవర్తన, సమయపాలన ఆయన జీవిత సూత్రాలు. అవి ఆయన రాజకీయ జీవితంలో కూడా భాగమయ్యాయి. ముఖ్యమంత్రిగా జీతం తీసుకోనన్నారు. కానీ ప్రభుత్వ నిబంధనలు దానికి ఒప్పుకోవు కాబట్టి నెలకు ఒక్క రూపాయి గౌరవ వేతనంగా తీసుకొనేందుకు అంగీకరించారు. వైభవోపేతమైన నివాసంలో ఉండటానికి ఆయన అంగీకరించలేదు. తన అబిడ్స్ ఇల్లు తనకు చాలన్నారు. ఖరీదైన విలాసవంతమైన కార్లను వద్దన్నారు. అంబాసిడర్ కారు చాలన్నారు. ముఖ్యమంత్రి హోదాకు అనుబంధంగా వచ్చే ఎన్నో విలాసాలను సౌకర్యాలను ఆయన స్వచ్ఛందంగా వదులుకున్నారు.

## సంక్షేమ రాజ్య విధాత ఎన్టీఆర్

దేశంలో మొదటిసారి పేదవారి సంక్షేమం గురించి ఆలోచించిన మానవతావాది. సంక్షేమ రాజ్యానికి బలమైన పునాదులువేసి పేదల గుండెల్లో శాశ్వత బంధువుగా నిలిచిపోయిన మహానాయకుడు నందమూరి తారక రామారావు. సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే.. పాలన, సంస్కరణల్లో కొత్త ఒరవడి తెచ్చి అభివృద్ధిని ముందడుగు వేయించిన దార్శనికుడు. ఒక్కో కుటుంబానికి 25 కేజీల చొప్పున కోటీ ఇరవై లక్షల కుటుంబాలకు కిలో బియ్యం రెండు రూపాయలకే ఇచ్చారు. 1983 వరకు వరి అన్నం అనేది కొన్ని వర్గాలకు, ప్రాంతాలకు పరిమితమైన రోజుల్లో రూ.2 కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి పేదవాడి ఆకలి తీర్చిన పేదల దైవం ఎన్టీఆర్. నాటి కిలో రెండు రూపాయల పథకం నేడు ఆహార భద్రత పథకమైంది. పేదవారి కోసం దేశంలోనే మొదటిసారి నాసిరకంగా నిర్మించే పేదల ఇళ్ల స్థానంలో పక్కా ఇళ్లు నిర్మించి నీడ కల్పించారు ఎన్టీఆర్. సిమెంటు, ఇటుకలతో ఇళ్లుకట్టి బలహీనవర్గాల కాలనీలుగా అభివృద్ధి చేశారు. పక్కాఇళ్ల నిర్మాణ పథకం నేడు దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. పేదలకు సగం ధరకు జనతా వస్త్రాల పంపిణీ కూడా ఆయన హయాంలోనే మొదలైంది. చేనేత సంఘాల దగ్గర బట్టలు సేకరించి ఆప్కోద్వారా సగం ధరకే చీర-ధోవతి పథకం అమలు చేశారు ఎన్టీఆర్. వృద్ధుల, వితంతువుల పెన్షన్లకు శ్రీకారంచుట్టి ఆనాడే 30 రూపాయలు పింఛను అందించారు. 220 గురుకుల పాఠశాలలు ప్రారంభించి పేద విద్యార్థులకు గురుకుల విద్య అందించారు. గురుకుల పాఠశాలలు నిర్మించి ఎస్సీ, ఎస్టీ, బీసీ పేదలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యనందించి ఆదర్శంగా నిలిచారు. బడికి వెళ్లే విద్యార్థులు ఆకలితో ఉండకూడదని మధ్యాహ్న భోజన పథకం అమలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20శాతం రిజర్వేషన్ కల్పించి బలహీన వర్గాలకు అధికారాన్ని చేరువ చేసారు. రైతుల వ్యవసాయ విద్యుత్ చార్జీలు భారాన్ని తగ్గించడానికి రూ.50కే హార్స్‌పవర్ విద్యుత్ అందించిన మొదటి సీఎం ఎన్టీఆర్. రైతుల భూమికి శిస్తు ఏమిటి? అని భూమి శిస్తు రద్దు చేశారు. గ్రామీణ ప్రజల వైద్య సౌకర్యాల కల్పనకు మండలస్థాయిలో పీహెచ్‌సీలతోపాటు, 30-50-100 పడకల ఆసుపత్రులు నిర్మించడంతోపాటు నిమ్స్‌ను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చి దేశంలోనే మొట్టమొదటి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను ప్రజలకు అందించారు. ఆడపడుచులకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. మహిళల ఆత్మగౌరవం కాపాడటం కోసం దేశంలోనే తొలిసారి మహిళలకు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. సమాజంలో సగభాగమున్న మహిళల విద్యాభివృద్ధికి శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయాన్ని స్థాపించారు. ఉన్నత విద్యా కళాశాలల్లో ఉన్న క్యాపిటేషన్ ఫీజు విధానాన్ని రద్దు చేసి పేదలకు ఉన్నత విద్య అందించారు. మెట్ట భూములకు సాగునీటి సౌకర్యం కల్పించడంకోసం బోర్ల నిర్మాణానికి శ్రీకారంచుట్టి 14 వేల బోర్లు తవ్వించిన రైతు బాంధవుడు. పాలనా సంస్కరణల్లో కూడా ఆయన తీసుకొన్న ఎన్నో సంచలన నిర్ణయాలు చిరస్మరణీయంగా నిలిచాయి. ఫ్యూడల్ వ్యవస్థకు ప్రతీకగా నిలిచిన పటేల్ పట్వారీ వ్యవస్థల రద్దుచేసి తెలంగాణకు నిజమైన స్వాతంత్ర్యాన్ని అందించారు. మూడంచెల పంచాయితీరాజ్, స్థానిక సంస్థలకు ప్రత్యక్షంగా ఎన్నికలు నిర్వహించడం వంటివి ఎన్టీఆర్ విజయాలే. పరిపాలనలో పారదర్శకతకు, స్వచ్ఛతకు పెద్దపీట వేశారు. దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు అన్నిరంగాల్లో అవకాశం.. ఇలా చెప్పుకొంటూపోతే ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ కీర్తి కిరీటంలో ఎన్నో కలికి తురాయిలు కనిపిస్తాయి. తాలూకా వ్యవస్థను రద్దు చేసి మాండలిక వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజలవద్దకే ప్రభుత్వాన్ని నడిపించి పరిపాలనను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన పాలనా ఘనాపాటి ఎన్టీఆర్.

## సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత

ఎన్టీఆర్ సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యమిచ్చారు. రాయలసీమలో తెలుగు గంగతో పాటు హంద్రీనీవా, గాలేరు నగరి, శ్రీశైలం కుడి కాలువ, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్, వెలుగొండ, తెలంగాణలో శ్రీరాంసాగర్ రెండో దశ, నెట్టెంపాడు, కల్వకుర్తి బీమా ఎత్తిపోతల పథకాలు, ఉత్తరాంధ్రలో వంశధార రెండో దశ, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలో పులిచింతల, గుండ్లకమ్మ ప్రాజెక్టులు ఎన్టీఆర్ కాలంలోనే రూపుదిద్దుకున్నాయి.

## వెనుక బడిన వర్గాల్లో రాజకీయ చైతన్యం

తెలుగుదేశం ఏర్పడక ముందు రాజకీయాధికారం కొన్ని వర్గాల గుత్తాధిపత్యంగా సాగింది. ఆ సమయం లో ఎన్టీఆర్ నాయకత్వంలో నూతన యువతరం సునామీలా రాజకీయాల్లోకి దూసుకొచ్చింది. పేదలకు, యువతరానికి, విద్యావంతులకు, మహిళలకు, వెనుకబడినవర్గాలకు సీట్లు కేటాయించి రాజకీయా లను సామాన్యుల చెంతకు చేర్చారు. అభ్యర్థుల ఎంపికలో కొత్త ఒరవడిని సృష్టించారు. నిష్కళంక, స్వచ్ఛమైన, యువకులు, మహిళలు, విద్యాధికులకు ప్రాధాన్యమిచ్చారు. మొదటిసారి పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులలో 128మంది గ్రాడ్యుయేట్లు, 28మంది పోస్టు గ్రాడ్యుయేట్లు, 20మంది డాక్టర్లు, 8మంది ఇంజినీర్లు ,47మంది న్యాయవాదులు ఉన్నారు. సగటు వయస్సు 41 ఏళ్ళు మాత్రమే. ఈ విధంగా విద్యావంతులను, యువకులను ప్రోత్సహించి రాజకీయ చైతన్యం తెచ్చారు ఎన్టీఆర్. సమాజంలో వేళ్లూనుకున్న సామాజిక రుగ్మతలను తొలగించడానికి మొట్టమొదటిసారి ప్రయత్నించిన మహా మనిషి ఎన్టీఆర్. 1982లో వెనుకబడిన కులాల అండతోనే తెలుగుదేశం ఆవిర్భవించింది. వెనుకబడిన కులాలకు ఎన్టీఆర్ ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా ప్రభుత్వ విధానాల్లో బీసీలకు ప్రయోజనాలు కల్పించారు. స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతులకు ఇరవై శాతం రిజర్వేషన్ కల్పించిన ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా వెనుకబడిన కులాలు రాజకీయాల్లో బలమైన నాయకులుగా ఎదిగారు.

## జాతీయస్థాయిలో అన్నీ రాజకీయ పక్షాలనూ ఒక తాటి పైకి..

ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి భారత ప్రజాస్వామ్యానికి కొత్త ఊపిరి అందించారు. రాష్ట్ర సమస్యల పరిష్కారానికి శాస్త్రీయ విధానాలు అనుసరించడం ఎన్టీఆర్‌తో మొదలైంది. మొదటినుండి స్పష్టమైన సిద్ధాంతాలు, విధానాలు,జాతీయ దృక్పథం, ఉన్నత విలువలు పాటించారు. దేశ సమకాలికుల్లో ఎన్టీఆర్‌వంటి ప్రజా నాయకుడు మరొకరు లేరు. దేశవ్యాప్తంగా రైతులకు పదివేల లోపు రుణాలను రద్దు చేసేందుకు ఉపప్రధాని దేవీలాల్‌ను ఎన్టీఆర్ ఒప్పించారు. అవినీతి అంతానికి లోక్‌పాల్ బిల్లు, ప్రసారభారతి బిల్లు ఆమోదించారు. అంబేద్కర్‌కు భారతరత్న ప్రకటించడం, ఆయన చిత్రపటాన్ని పార్లమెంటరీ హాలులో ఆవిష్కరింప చేయడమేకాక, మహ్మద్ ప్రవక్త జయంతిని జాతీయస్థాయిలో సెలవు దినంగా ప్రకటింపచేశారు. తెలుగు భాషకు నిండు గౌరవం, రైతులకు చేయూత, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ విద్యుద్దీకరణ, పంచాయితీరాజ్ సంస్థలకు హెచ్చు అధికారాలు, విద్యావిధానంలో మౌలిక మార్పులు, పోలీసుశాఖ ప్రక్షాళన, వైద్య ఆరోగ్య సేవలు, సకాలంలో ప్రాజెక్టుల నిర్మాణం, మహిళా భ్యుదయం, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు, ఎన్నికల సంస్కరణలు, గృహవసతికి ప్రాధాన్యం, సెక్యులర్ విధానం, అంతర్జాతీయ దృక్పథం వంటి కార్యక్రమా లతో కూడిన ప్రణాళికతో తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాజకీయ, ఆర్థిక, సామాజిక, విప్లవం మొదలై, విలువలకు అంకురార్పణ జరిగి, పాలనారంగంలో సమూల మార్పులు వచ్చాయి. సంక్షేమం, అభివృద్ధి, పేదరిక నిర్మూలన, లౌకికవాదం, సామాజిక న్యాయం వంటి మహోన్నత లక్ష్యాలతో, అద్వితీయమైన, అసాధ్యమైన, అనిర్వచనీయమైన ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన నాయకుడు ఎన్టీఆర్. తెలుగు పౌరుడు మద్రాసీకాదని, భారతావనికి తెల పడమే కాకుండా తెలుగు జాతి ప్రతిష్టను దిగంతాల కు వ్యాపింప చేసిన దార్శనికుడు ఎన్టీఆర్. భారత దేశ చరిత్ర పుటల్లో ఆచంద్రార్కం చెదరని ముద్ర వేసిన మహనీయునికి భారతరత్న ఇచ్చి గౌరవించడం తెలుగు ప్రజలకే కాదు భారతీయులందరికి గర్వ కారణం అవుతుంది. దేశ రాజకీయ చరిత్రలో ఎంద రో రాజకీయ నాయకులు తెరమరుగయ్యారు. కానీ ఎన్టీఆర్ రాజకీయాల్లో మేరునగ శిఖరంలా ఈ నాటికీ కనపడటానికి కారణం ఆయనకు ప్రజల పట్ల వున్న అంకితభావం, పట్టుదల,మొక్కవోని స్థైర్యం, నిష్కలంక రాజకీయమని చెప్పక తప్పదు. తెలుగుగడ్డ మీదనే కాదు, యావత్ భారతదేశంలోనే అనితర సాధ్యమైన చరిత్ర సృష్టించిన ప్రజానాయకుడు. చిత్తశుద్ధి, నిబద్దత, నిజాయితీవంటి సంకల్పాలతో దీక్షబూని అమూల్యమైన ఆశయాలను తెలుగుజాతికి అందించిన కీర్తి కిరణమైన దివ్యమూర్తి ఎన్టీఆర్. అందుకే ఎన్టీఆర్‌కు సరిలేరు ఎవ్వరూ. ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిద్దాం. ఆయన కీర్తి అజరామరం. ఆ మహానుభావుడికి భారతరత్న ఇవ్వాలని యావత్ తెలుగు ప్రజల తరపున కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేద్దాం.

- నీరుకొండ ప్రసాద్

# చైతన్యరథం





ఢిల్లీ పెద్దల అహంకారపు చెరలో తెలుగువారి ఆత్మగౌరవం అవమానాలు ఎదుర్కోవడం చూసి తెలుగు పౌరుషం రగిలిపోయింది. ఒక తెలుగుబిడ్డగా తెలుగువాడి తేజమేంటో ప్రపంచానికి చూపించాలంటే... రాజకీయ రంగ ప్రవేశం అనివార్యమని భావించారు ఎన్టీఆర్.

ఫలితంగా 1982 మార్చి 29న మధ్యాహ్నం 2.30లకు హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సభ జరిపి 'తెలుగుదేశం' పార్టీని ప్రకటించారు. 'నేను తెలుగువాడిని. నాది తెలుగుదేశం పార్టీ. నా పార్టీ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం' అంటూ చారిత్రాత్మక ఘట్టానికి ఊపిరి పోశారు. ఏప్రిల్ 11, 1982న తెలుగుదేశం పార్టీ మొదటి బహిరంగ సమావేశం హైదరాబాద్ నిజాం కాలేజ్ గ్రౌండ్‌లో జరిగింది. మంగళ ప్రదమైన పసుపు రంగుపైన కార్మిక శక్తికి సంకేతమైన ఎర్రని చక్రం, రైతుకి చిహ్నమైన ఆకుపచ్చని నాగలితో పేదల పరిస్థితులను ప్రతిబింబించే తెల్లనైన కుటీరంతో తెలుగుదేశం పతాకాన్ని స్వయంగా తన చేతులతో గీసి రూపొందించారు ఎన్టీఆర్.




తెలుగువారికి ఎప్పుడు ఏ ఆపదొచ్చినా... దేశానికి ఎప్పుడు ఏ అవసరం కలిగినా... సహ కళాకారులందరినీ కూడగట్టి కళా ప్రదర్శనలిచ్చి, జోలె పట్టి వీధుల్లో తిరుగుతూ విరాళాలు సేకరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందించేవారు ఎన్టీఆర్. కళగానీ, కళాకారుడు గానీ ప్రజల కోసమే అని ఎన్టీఆర్ భావన. 1952లో రాయలసీమలో కరువు సంభవిస్తే... వీధుల్లో జోలెపట్టి లక్షా 50 వేల రూపాయలు రామకృష్ణ మిషన్ ద్వారా అందజేశారు. 1962లో భారత్ - చైనాల మధ్య జరిగిన యుద్ధ సహాయార్థం... 10 లక్షలు సేకరించి జాతీయ రక్షణ నిధికి నాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డికి అందించారు. 1965లో పోలీసు కానిస్టేబుళ్ల రక్షణ నిధికి 3 లక్షలిచ్చారు. 1965 భారత-పాకిస్తాన్ యుద్ధ సహాయార్థం, జాతీయ రక్షణ నిధికి నాటి సీఎం కాసు బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా... ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రికి అందించారు. 1969లో కోస్తా తుఫాను బాధితుల సహాయార్థం రూ.5 లక్షలు, 1972లో భారతదేశ వ్యాప్తంగా ప్రజలు కరువు కాటకాలతో అల్లాడుతుంటే... విరాళాల ద్వారా 7 లక్షలు సేకరించి... ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి అందజేశారు. 19 నవంబర్ 1977న సంభవించిన దివిసీమ ఉప్పెనలో వేలమంది ప్రాణాలు కోల్పోయారు. లక్షల మంది నిరాశ్రయులయ్యారు. అప్పుడు కూడా 15 లక్షల రూపాయల విరాళాలు సేకరించి రామకృష్ణ మిషన్ ద్వారా బాధితులకు సహాయం అందించారు ఎన్టీఆర్.



1989 డిసెంబర్ 1న నేషనల్ ఫ్రంట్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నికైన విశ్వనాథ్ ప్రతాప్ సింగ్‌ను అభినందిస్తున్న ఫ్రంట్ ఛైర్మన్ ఎన్టీ రామారావు



*1984 మార్చి 23న విజయవాడ గాంధీహిల్‌పై నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన అప్పటి ప్రధాని ఇందిరాగాంధీతో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు*



జూన్ 14, 1982న తెలుగునాట ప్రతి సామాన్యుడిలో రాజకీయ చైతన్యం కలిగించడానికి చైతన్య రథమెక్కి ప్రచార యాత్రకు కదిలారు ఎన్టీఆర్. రాత్రి లేదు పగలు లేదు. నటుడిగా తాను సంపాదించిన ఐశ్వర్యం, కీర్తి, వైభవం అన్నిటినీ మరిచి... సామాన్యుడి కోసం నడిరోడ్డుపై నిలిచాడు తారకరాముడు. రోడ్డే ఆయనకు ఇల్లయ్యింది. తల్లి అయ్యింది. చెట్టు నీడే పడకగది అయ్యింది. మొదటి ప్రచార యాత్ర 20 రోజుల పాటు తెలంగాణలో సాగింది. జూన్ 20న రాయలసీమలో అడుగు పెట్టి... జులై 1నుండి 5వరకు కోస్తాంధ్ర జిల్లాల్లో పర్యటించారు ఎన్టీఆర్.

అక్టోబర్ 3, 1982న రెండవ ప్రచార యాత్రను ప్రారంభించారు ఎన్టీఆర్. నవంబర్ 26, 1982వరకు 55 రోజులపాటు జరిగిన 25 వేల కిలోమీటర్ల ప్రచార యాత్ర నభూతో నభవిష్యతి. అవిశ్రాంతంగా పర్యటిస్తూ దాదాపుగా 600 సభల్లో ప్రసంగించారు.

డిసెంబర్ 16, 1982న మళ్ళీ మొదలైన ఎన్నికల ప్రచార యాత్ర... జనవరి 3, 1983 వరకు నిర్విరామంగా కొనసాగింది. డిసెంబర్ 1982లో ఎన్నికల ప్రచారం సందర్భంగా 72 గంటల పాటు నిద్రాహారాలు మాని నిర్విరామంగా ప్రచారం సాగించి ఎన్టీఆర్ చరిత్ర సృష్టించారు. "ప్రపంచంలో ఇంతవరకూ ఎవ్వరూ ఇంత తక్కువ సమయంలో ఇన్ని చోట్ల, ఇన్ని లక్షల ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించ లేదు" అని ఎన్టీఆర్‌ని కొనియాడాయి పత్రికలు. తొలిసారిగా తెలుగువారి ఉనికి, తెలుగు ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా వెలుగులోకి వచ్చింది.









# విశ్వవిఖ్యాత.. నటసార్వభౌమ..



నిమ్మకూరులోని సామాన్య రైతు బిడ్డ స్థాయినుంచి కోట్లాది అభిమానులు వెండితెర వేలుపుగా ఎదిగిన తెలుగు సినీరంగ అగ్రశ్రేణి కథానాయకుడు ఎన్టీ రామారావు. పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమలకు మారుపేరుగా ఎదిగారాయన. రాముడిగా, కృష్ణుడిగా, శ్రీనివాసుడిగా పలు పౌరాణిక పాత్రల్లో ఎన్టీఆర్ సినిమా తెరపై చేసిన మాయాజాలం.. అభిమానుల దృష్టిలో నడిచే దేవుడిని చేసింది. ఎన్టీఆర్ మొదటి చిత్రం మన దేశం **1949**లో విడుదలైంది. అది మొదలు **1982**లో రాజకీయ రంగ ప్రవేశం చేసే వరకు సినిమాలు చేస్తూనే ఉన్నారు. దాదాపు **300** చిత్రాల్లో నటించి.. **12** చిత్రాలకు పైగా దర్శకత్వం వహించారు. సాంఘికం, పౌరాణికం, జానపదం జానర్లలో అద్భుతమైన పాత్రలు పోషించిన నందమూరి.. తెలుగు చలన చిత్ర పరిశ్రమ ఉన్నంతకాలం ఆయన మొదటి పేజీలోనే ఉంటారనడంలో అతిశయోక్తి కాదు. పాతాళభైరవి, మాయాబజార్, గుండమ్మకథ, మిస్సమ్మ, లవకుశ, దాన వీర శూర కర్ణ, బడిపంతులు, యమగోల, పెళ్లి చేసి చూడు, వేటగాడు, అడవిరాముడు, నర్తనశాల, శ్రీకృష్ణపాండవీయం, యుగపురుషుడు, కలసివుంటే కలదుసుఖం, బొబ్బిలిపులి, జస్టిస్ చక్రవర్తి, గజదొంగ.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్టీఆర్ సినిమాలన్నీ వేటికవే ప్రత్యేకం. ఎన్టీఆర్ పోషించిన ఏ పాత్రలోనైనా మరొకరిని ఊహించుకోవడం అసాధ్యం, అసంభవం. తెలుగు సినీ తెరపై ఎన్టీఆర్ అంటే ఎన్టీఆర్. ఆ మహాను భావుడికి సాటిలేరు, భవిష్యత్‌లో రారు.























చైతన్యరథం

# జూన్ 1న ఇళ్లవద్దనే పింఛన్ ఇవ్వాలి

## టీడీపీ సీనియర్ నేత దేవినేని డిమాండ్

- సమయం దగ్గరపడుతున్నా పింఛన్ల పంపిణీపై నోరు మెదపని సీఎస్, సెర్ప్ సీఈఓ
- జగన్‌పై భక్తితో రెండు నెలలు వృద్ధులను కష్టపెట్టిన సీఎస్
- పింఛన్ల కోసం ఎండల్లో తిరిగి మృత్యువాత పడిన అవ్వాతాతలు
- బ్యాంకుల చుట్టూ తిరగలేక పండుటాకుల ఇబ్బందులు
- సీఎస్‌కు భూములు కొట్టేయడంపై ఉన్న శ్రద్ధ, పింఛన్ల పంపిణీపై లేదు
- తప్పు చేసిన అధికారులు మూల్యం చెల్లించుకుంటారు



అమరావతి(చైతన్యరథం): జూన్1న లబ్ధిదారులకు ఇళ్లవద్దనే పింఛన్ పంపిణీ చేయాలని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు డిమాండ్ చేశారు. 1వ తేదీ దగ్గరకు వస్తున్నా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జవహర్‌రెడ్డి ఇప్పటివరకు పింఛన్ల పంపిణీపై నోరుమెదపటం లేద న్నారు. అధికారులను మొద్దునిద్ర నుండి లేపి జూన్ 1నే ఇళ్లవద్దనే పింఛన్ ఇచ్చేలా చూడాలని టీడీపీ అధి నేత చంద్రబాబు తమకు దిశానిర్దేశం చేశారని తెలియ జేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం లో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్నాటకంలో భాగంగా ఏప్రిల్, మే నెలల్లో సీఎస్ నడిపించిన మంత్రాంగం వల్ల పింఛన్ దారులు పడిన బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నా రు. ఎన్నికల ప్రక్రియలో జగన్‌రెడ్డికి మేలు జరగాలనే కుట్రలో సీఎస్ జవహర్‌రెడ్డి, సెర్ప్ సీఈఓ మురళీధర్ రెడ్డి కలిసి పింఛన్ దారులను అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు. సచివాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరగ లేక మండుటెండల్లో పింఛన్ దారులు అల్లాడి పోయా రు. వడదెబ్బతో పలువురు వృద్ధులు మృత్యువాత పడ్డారు. 60 మంది పింఛన్‌దారులు చనిపోయినట్లు సాక్షి పేపర్లోనే ప్రచురించారు. అధికార పార్టీకి లబ్ధి కలిగించేందుకు అమయాకులైన పింఛన్ దారులను సచివాలయాలు, బ్యాంకుల చుట్టూ తిప్పి వారి చావుకు కారణమయ్యారు. చేసిందంతా చేసి టీడీపీపై బురద చల్లేందుకు యత్నించారని దేవినేని మండిపడ్డారు.

### తప్పులన్నీ సమీక్షిస్తాం

జూన్ 1 వస్తున్నా.. ఇప్పటికీ పింఛన్ల పంపిణీపై ప్రభుత్వం నుండి ఒక్క ప్రకటన కూడా రాలేదు. ఎన్నికలు ముగిసాయి. ఇకనైనా సీఎస్ కుట్రలు ఆపాలి. ఈ నెలలో బ్యాంకుల్లో వేసిన పింఛన్ డబ్బులు ఎంత మంది తీసుకున్నారు..ఎంత మంది తీసుకోలేదు.. అన్ని వివరాలను బయట పెట్టాలి. చాలా మంది పింఛన్ దారుల బ్యాంక్ అకౌంట్‌లు పనిచేయక వేసిన డబ్బులు వెనక్కి వెళ్లాయి.మరికొంతమంది పింఛన్‌దారుల డబ్బు లు వివిధ కారణాలతో బ్యాంకులు కోతపెట్టి జమచేసు కున్నాయి. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న సిబ్బం దిని వాడుకుని ఒకటి, రెండు రోజుల్లోనే ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్లు ఇవ్వొచ్చు. మళ్లీ ఇలా జరగకుండా గత రెండు నెలల తప్పిదాలు మళ్లీ జరగకుండా, సీఎస్ స్వామి భక్తి కట్టి పెట్టి లబ్ధిదారుల ఇంటి దగ్గరే పింఛన్ ఇచ్చేలా అధికారులను ఆదేశించాలి. పింఛన్ల పంపిణీపై ఇంతరవరకు కలెక్టర్లతో సీఎస్ మాట్లడలేదు. సీబీఐ, ఈడీ కేసుల్లో జగన్‌రెడ్డితో పాటు సెర్ప్ సీఈఓ ముర ళీధర్‌రెడ్డి కూడా ముద్దాయిగా ఉన్నారు. దీంతో ఆయన కూడా స్వామి భక్తి చూపిస్తూ.. ఎంత దుర్మార్గం చేయా లో అంత దుర్మార్గం చేశారు. అధికారుల తప్పులన్నీ సమీక్షిస్తాం. తప్పు చేసిన అధికారులు తప్పకుండా మూల్యం చెల్లించుకుంటారు. సీఎస్ వెంటనే అధికారు లను ఆదేశించి జూన్ 1నే లబ్ధిదారులకు ఇళ్లవద్దనే పింఛన్ ఇచ్చేలా చూడాలని దేవినేని డిమాండ్ చేశారు.

### కలెక్టర్లు చెప్పినా..

మార్చి చివరి వారంలో దాదాపు రూ.13000 వేల కోట్లు జగన్ తాబేదారులైన కాంట్రాక్టర్లకు కట్టబెట్టి ఏప్రి ల్‌లో పింఛన్ దారులను ఇబ్బంది పెట్టారు. ఏప్రిల్‌లో మరో రూ.3000 కోట్లు కంట్రాక్టర్లకు దోచిపెట్టి మళ్లీ మే నెలలోనూ పింఛన్‌దారులను కష్టపెట్టారు. ప్రభు త్వం ఆదేశిస్తే ఇంటికి వెళ్లి పింఛన్ ఇవ్వడానికి సరి పడా యంత్రాంగం ఉందని కలెక్టర్లు చెప్పినా జగన్ రెడ్డికి మేలు చేయడానికి సీఎస్, సెర్ప్ సీఈఓలు కలిసి పింఛన్‌దారులను ఇబ్బంది పెట్టారు. జగన్ అసమర్థ పాలనలో ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు సేవలను నిలిపేస్తే... టీడీపీ నేతలు నిలదీశాక సీఎస్ కళ్లు తెరిచి ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల యాజమాన్యాల కాళ్లు పట్టుకుని సేవలు కొనసాగేలా చూశారని దేవినేని దుయ్యబట్టారు.

### శ్వేతపత్రం విడుదల చేయాలి

పేదల భూములు దోచుకోవడంలో సీఎస్ బీజీగా ఉన్నారు తప్పా.. పేదల పింఛన్ల పంణీపై కాదని అర్థ మవుతోంది. విశాఖ సమీపంలో భోగాపురంలో పేదల భూములు కొట్టేసేందుకు జవహర్‌రెడ్డి, జగన్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి కుటుంబ సభ్యులు యత్ని స్తున్నారు.దాదాపు రూ.2వేల కోట్ల విలువ చేసే భూము లు కాజేసేందుకు కుట్రపన్నినట్లు వస్తున్న వార్తలపై సీఎస్ స్పందించాలి. అక్కడ జరిగిన భూలావా దేవీలపై శ్వేతపత్రం విడుదల చేయాలి. దోచుకున్న భూములకు రిజిస్ట్రేషన్ పనులు వేగవంతం చేసేందుకే భోగాపురం విమానాశ్రయ పనుల సమీక్ష పేరుతో సీఎస్ అక్కడకి వెళ్లారని అక్కడి జనసేన కార్పొరేటర్ బట్టబయలు చేస్తే అతనికి నోటీసులు ఇస్తామనడం సబబు కాదు. ఆరోప ణలు వచ్చినప్పుడు తప్పు చేయ లేదని నిరూపించుకుని వాస్తవాలు బయటపెట్టాలని దేవినేని హితవు పలికారు.

# చెవిరెడ్డి అవినీతిని ఆధారాలతో బయటపెడతా

## స్పష్టం చేసిన చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని

- నన్ను చంపాలనే దాడి చేశారు
- నా క్వారీని రూ.50 కోట్ల జరిమానా వేసి మూయించారు
- ఏ రోజూ వ్యక్తిగత దూషణలు చేయలేదు
- చెవిరెడ్డిలా అడ్డదారుల్లో ఎదగలేదు



చంద్రగిరి: వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అవినీతిని ఆధారాలతో సహా బయటపెడతానని చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని స్పష్టం చేశారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేయడం వల్ల వైసీపీ ఆటలు సాగలేదన్నారు. ఆ అక్కసుతోనే తనపై దాడులు చేశారని ఆరోపించారు. తిరుపతిలోని పద్మావతి మహిళా వర్సిటీలో స్ట్రాంగ్‌రూమ్ పరిశీలనకు వెళ్లి తిరిగి వస్తుండగా ఇటీవల నానిపై దాడి జరిగిన సంగతి తెలిసిందే.

ఈ నెల 23న ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన ఆయన సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇటీవల చెవిరెడ్డి మాట్లాడుతూ, తనపై నాని అన్యాయంగా ఆరోపణలు చేస్తున్నారని చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా పులివర్తి నాని ఖండించారు. పోలింగ్ రోజు, తర్వాతి రోజుల్లో నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో చోటు చేసుకున్న ఘటనలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. చంద్రగిరి ఎమ్మెల్యే, వైసీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇసుక మాఫియా కారణంగా ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడని, దీనికి నిరసనగా అప్పట్లో తాను ఆమరణ నిరాహార దీక్ష చేస్తే పోలీసుల్ని పంపించి దీక్షను భగ్నం చేశారని అన్నారు.

2014 ఎన్నికల నుంచీ ఆయన దొంగ ఓట్లతోనే నెట్టుకొస్తున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లోనూ రిగ్గింగ్ చేసి చంద్రగిరి వైసీపీ అభ్యర్థి, తన కుమారుడు రోహిత్ రెడ్డిని గెలిపించుకునేందుకు భాస్కర్‌రెడ్డి ప్రయత్నించారు. కానీ, వారి ఆటలు సాగలేదు. నేను 2004 నుంచి 2014 వరకు సంపాదించిన ఆస్తుల్ని అమ్ముకొని రాజకీయం చేశాను. టీడీపీ కార్యకర్తలు, పార్టీ పెద్దల అండదండలతో నాయకుడిగా ఎదిగాను. అంతే తప్ప చెవిరెడ్డిలా అడ్డదారులు తొక్కలేదు.. జగన్ భజన చేసుకుంటూ ఎర్రచందనం మాఫియా నడపలేదు. ఎర్రచందనం స్మగ్లర్లు కొనిచ్చిన కార్లలో తిరగలేదు. చెవిరెడ్డి అవినీతి బాగోతాన్ని ఆధారాలతో సహా బయటపెడతా. అన్ని ఆధారాలు నా దగ్గర ఉన్నాయి. కార్యకర్త స్థాయి నుంచి ప్రజా సమస్యలపై పోరాడి నాయకుడిగా ఎదిగా. ఆ సంగతి నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు. చెవిరెడ్డి సొంత ప్రయోజనాల కోసం తప్ప ప్రజల కోసం ఎప్పుడైనా పోరాడారా అని నాని ప్రశ్నించారు.

### వ్యక్తిగత విమర్శలు చేయలేదు

నాపై దాడి చేసిన తర్వాతే నా కుటుంబ సభ్యులు స్పందించారు. నన్ను హతమారుస్తానని హెచ్చరించిన తర్వాతే నా భార్య బయటకొచ్చి మాట్లాడారు. అది కూడా ప్రజా సమస్యలపైన, చెవిరెడ్డి అవినీతిపైన మాట్లాడారే తప్ప వ్యక్తిగత విమర్శలు చేయలేదు. నా క్వారీలు, ఫ్యాక్టరీలు అక్రమంగా మూయించినా మిమ్మల్ని పన్నెత్తి మాటైనా అనలేదు.

నాపై దాడి జరిగిన తర్వాత కార్యకర్తలు అదుపు తప్పుతారనే ఉద్దేశంతో అక్కడే ఉండి పరిస్థితి చక్కబడిన తర్వాత ఆస్పత్రికి వెళ్లాను. కాళ్లు విరగలేదని, గ్రామాలు చేస్తున్నానని అన్నారు. ఇది చాలా దారుణం. తన కోసం పని చేసిన నాయకులకు.. ఎంపీటీసీ, జడ్పీటీసీ టికెట్లు ఇచ్చేందుకు వేలం పాట పెట్టి.. చెవిరెడ్డి డబ్బులు వసూలు చేసుకున్నాడు. ఎప్పుడు ప్రెస్‌మీట్ పెట్టినా చెవిరెడ్డి, ఆయన కొడుకు తప్ప మీ పక్కన మరొకరికి స్థానం ఇవ్వలేదు. అలాంటి చెవిరెడ్డి తనకు నీతులు చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు.

### కచ్చితంగా గెలుస్తున్నా

నేను 2 సార్లు ఆత్మహత్యాయత్నం చేసుకున్నది వాస్తవమే. అది కేవలం ప్రజల కోసమే. ఓడిపోయినా ప్రజల మధ్యనే ఉన్నా. చెవిరెడ్డిలా నియోజకవర్గాన్ని దోచుకోలేదు. పక్క రాష్ట్రాలకు పారిపోలేదు. 2019 ఎన్నికల నాటికి నాపై ఒక్క కేసు కూడా లేదు. ఇప్పుడు మాత్రం అక్రమంగా 26 కేసులు బనాయించారు.

ఐదేళ్లుగా చేసిన అవినీతే ఇవాళ మిమ్మల్ని ఓడించబోతోంది. వైసీపీ నాయకులు, కార్యకర్తల కుటుంబ సభ్యుల ఆవేదనే ఇవాళ నన్ను గెలిపిస్తోంది. ఈ ఎన్నికల్లో కచ్చితంగా గెలుస్తున్నా. ప్రజల మధ్యనే ఉంటా. వారికోసమే పని చేస్తా, నా తుదిశ్వాస వరకు చంద్రగిరి నియోజకవర్గ ప్రజల కోసం పని చేస్తానని నాని స్పష్టం చేశారు.

### టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు

నాపై దాడి చేసిన వారిని పోలీసులే పట్టుకుంటారు. చట్టం తనపని తాను చేసుకుపోతుంది. ఫలానా వాళ్ళు దాడి చేశారని, వాళ్లను అరెస్టు చేయమని చెప్పను. ఇప్పటి వరకు అరెస్టయినవారిలో నలుగురికి ఈ కేసుతో ఎలాంటి సంబంధం లేదు.

భాస్కర్‌రెడ్డి, మోహిత్‌రెడ్డి, రఘు, భానుకుమార్‌రెడ్డి నన్ను చంపాలని చూశారు. 70 మంది టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారు. హత్యాయత్నానికి పాల్పడిన వైసీపీ కార్యకర్తలను వదిలేశారని పులివర్తి నాని ఆక్షేపించారు. కౌంటింగ్ సజావుగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

చైతన్యరథం

# కౌంటింగ్‌లో తేడా రావద్దు

- 4న ఓట్ల లెక్కింపునకు పటిష్టమైన ఏర్పాట్లు చేసుకోవాలి
- ఈసీ మార్గదర్శకాలను పాటించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఈసీ ఆదేశాలు



అమరావతి: వచ్చే నెల 4వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపునకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అన్ని రాష్ట్రాల ఎన్నికల అధికారులను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) ఆదేశించారు. కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లపై న్యూ ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయం (నిర్వాచన్ సదన్) నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ కచ్చితమైన ఫలితాలను త్వరితగతిన ప్రకటించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సీఈసీతో పాటు ఎలక్షన్ కమిషనర్లు జ్ఞానేష్‌కుమార్, డాక్టర్ సుఖ్బీర్ సింగ్ సంధు హాజరయ్యారు. ఆరు దశల్లో ఇప్పటి వరకూ ఎన్నికలు జరిగిన ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిం అసెంబ్లీలతోపాటు 543 పార్లమెంటరీ నియోజకవర్గాలకు చెందిన ఆర్వోలు/ డీఈఓలు వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈఓ) ముఖేష్‌కుమార్ మీనా, అదనపు సీఈఓలు పి కోటేశ్వరరావు, ఎమ్ఎన్ హరేంధ్ర ప్రసాద్ హాజరయ్యారు. దేశంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జూన్ 1తో ముగియనుంది. దేశంలో ఈసారి ఏడు దశల్లో పోలింగ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు ఆరు దశల పోలింగ్ పూర్తయింది. మరొక్క విడత మిగిలుంది. జూన్ 4న దేశ వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో, ఢిల్లీ నుంచి సీఈసీ రాజీవ్ కుమార్ ఓట్ల లెక్కింపుపై సమీక్ష చేపట్టారు. లోక్‌సభ ఎన్నికలు, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుపై చర్చించారు. ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా కౌంటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ఇక, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల మాదిరే ఏపీలోనూ కౌంటింగ్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. భద్రత కోసం ఇప్పటికే 20 కంపెనీల కేంద్ర బలగాలు రాష్ట్రానికి చేరుకున్నాయి. 24 జిల్లాలకు 56 మంది ఏఎస్పీలు, డీఎస్పీలను నియమించారు. నాన్ క్యాడర్ ఎస్పీలకు బందోబస్తు బాధ్యతలు అప్పగించారు. ఓట్ల లెక్కింపు నేపథ్యంలో మూడంచెల భద్రత ఏర్పాటు చేస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాలను అత్యంత భద్రత ఉండే రెడ్ జోన్లుగా పరిగణిస్తారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో 25వేల మందికి పైగా ఉద్యోగులు పాల్గొననున్నారు. జూన్ 4వ తేదీన ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కిస్తారు. ఆ తర్వాత ఈవీఎం ఓట్ల లెక్కింపు చేపడతారు. సువిధ యాప్‌లో నమోదు చేసిన తర్వాతే ఫలితాలను వెల్లడించనున్నారు. కౌంటింగ్ రోజున 200 మంది కేంద్ర పరిశీలకులు, 200 మంది రిటర్నింగ్ అధికారులు విధుల్లో ఉంటారు.

### స్ట్రాంగ్‌రూమ్‌లు పరిశీలించిన సీఈవో

కౌంటింగ్‌కు సమయం దగ్గరపడుతుండడంతో సీఈఓ ముఖేష్‌కుమార్ మీనా స్ట్రాంగ్‌రూమ్‌ల భద్రతను పరిశీలించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. సోమవారం గుంటూరు జిల్లాలో నాగార్జున యూనివర్సిటీ వద్ద ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌లను మీనా పరిశీలించారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్పీ తుషార్ డూడీ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా సీఈవో ముఖేశ్‌కుమార్ మీనా మాట్లాడుతూ, కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని వెల్లడించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని... అభ్యర్థులు, ఏజెంట్లు రెండుసార్లు పరిశీలించే అవకాశం కల్పించామని వివరించారు. అల్లర్ల దృష్ట్యా రాష్ట్రానికి 20కంపెనీల కేంద్ర బలగాలను కేటాయించామని, కౌంటింగ్ రోజు, ఆ తర్వాత ఘర్షణలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నామని మీనా వివరించారు. ప్రస్తుతం పల్నాడులో పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని తెలిపారు.

## గులకరాయి నిందితుడి బెయిల్‌పై నేడు కోర్టు ఉత్తర్వులు

విజయవాడ: సీఎం జగన్మోహన్‌రెడ్డిపై గులకరాయి విసిరిన కేసులో నిందితుడి బెయిల్ పిటీషన్‌పై సోమవారం కోర్టులో విచారణ జరిగింది. నిందితుడు సతీష్ కుమార్ బెయిల్ పిటిషన్‌పై న్యాయవాది సలీం వాదనలు వినిపించారు. సతీష్ కుమార్ నిరపరాధని, అమాయకుడు సతీష్‌ని పోలీసులు కేసులో అక్రమంగా ఇరికించారని న్యాయవాది సలీం అన్నారు. సీఎం జగన్ రాజకీయ లబ్ధికోసమే రాళ్ళ దాడి అంటూ డ్రామాకి తెరలేపారని న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. గతంలో కోడికత్తి కేసులో శ్రీను, ఇప్పుడు రాళ్ళ దాడి అంటూ ఇద్దరు అమాయకులను అక్రమంగా జైలు పాలు చేశారని తెలిపారు. వాదనల అనంతరం 8వ అదనపు జిల్లా న్యాయస్థానం తీర్పు రిజర్వ్ చేసింది. బెయిల్‌పై మంగళవారం తీర్పు ఇస్తామని న్యాయమూర్తి చెప్పారు.

## ప్రధాని మోదీ, రాహుల్ గాంధీపై ఢిల్లీ హైకోర్టులో కేసు

### అదానీ గ్రూపుపై అసత్యాలు చెప్తున్నారని దావా

ఢిల్లీ: ప్రముఖ వ్యాపార దిగ్గజం అదానీ గ్రూప్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారంటూ ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపైకి ఢిల్లీ హైకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. అదానీ గ్రూప్‌పై గానీ, గ్రూప్ ప్రమోటర్ గౌతమ్ అదానీపై గానీ భవిష్యత్‌లో వీరు ఎలాంటి వ్యాఖ్యలూ చేయకుండా నిలువరించాలంటూ సుర్జిత్ సింగ్ యాదవ్ అనే స్టాక్ ఇన్వెస్టర్ ఈ ఇంజెక్షన్ దాఖలు చేశారు. ఇటీవల ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇరువురు నేతల ప్రసంగాల్లో పలుమార్లు అదానీ గ్రూప్ ప్రస్తావన రావడం ఇందుకు నేపథ్యం. రాజకీయ నాయకులు ఇలాంటి అరోపణలు చేయడం వల్ల స్టాక్ మార్కెట్‌లో అదానీ గ్రూప్ స్టాక్స్ ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నాయని పిటిషనర్ పేర్కొన్నారు.

దీనివల్ల ఆ గ్రూప్‌లో పెట్టుబడి పెట్టిన తనలాంటి ఎంతోమంది ఇన్వెస్టర్లకు నష్టం జరుగుతోందన్నారు. గౌతమ్ అదానీ సహా పలువురు పారిశ్రామిక వేత్తలకు కేంద్రం రూ.18 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిందని రాహుల్ గాంధీ ఆరోపించినట్లుగా వార్తలు వచ్చాయని చెప్పారు. వాస్తవానికి అలాంటి రుణమాఫీ ఏదీ జరగలేదని, అవన్నీ ఆరోపణలేనని పేర్కొన్నారు. ఇలాంటి వార్తలు చదివే వారి మెదడులో అదానీ గ్రూప్ కంపెనీలపై చులకన భావం ఏర్పడుతోందని పిటిషనర్ పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ కూడా అంబానీ, అదానీ నుంచి కాంగ్రెస్ పార్టీ ముడుపులు తీసుకుందని ఆరోపించారని పిటిషనర్ ప్రస్తావించారు. కాబట్టి అదానీ గ్రూప్ మార్కెట్ విలువ, మదుపర్ల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్‌లో ఎలాంటి ఆరోపణలూ చేయకుండా నిలువరించాలంటూ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై అదానీ గ్రూప్ అధికార ప్రతినిధి స్పందించేందుకు నిరాకరించారు.

## పిన్నెల్లి ముందస్తు బెయిల్‌పై ముగిసిన వాదనలు

### నేడు హైకోర్టు తీర్పు




అమరావతి:హత్యాయత్నం కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. సోమవారం ఇరువైపులా వాదనలు విన్న కోర్టు.. తీర్పును మంగళవారం ఇస్తామని తెలిపింది. ఎన్నికల పోలింగ్ సమయంలో పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి ఈవీఎంను ధ్వంసం చేయగా.. అడ్డుకోబోయిన తెదేపా ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి చేసి, హత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. అలాగే, ఈవీఎం ధ్వంసం చేసి బయటకు వస్తున్న సమయంలో ఓ మహిళపైనా దుర్భాషలాడారు. కారంపూడిలో సీఐపై దాడి చేసిన ఘటనలో ఎమ్మెల్యే పిన్నెల్లిపై హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి.

ఈ మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టులో పిన్నెల్లి పిటిషన్లు దాఖలుచేశారు. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఈవీఎంను పగలగొట్టిన కేసులో జూన్ 6వరకు అరెస్టు చేయవద్దంటూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు నెరవేరకుండా పోలీసులు చూస్తున్నారన్నారు. పోలీసుల తరఫున పీపీ వై నాగిరెడ్డి వాదనలు వినిపించారు. ఈవీఎంను ధ్వంసం చేసిన కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించే సమయంలో హైకోర్టు విధించిన షరతులను పిన్నెల్లి ఉల్లంఘించారన్నారు. అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వుల ఎత్తివేతకు చర్యలు తీసుకోవాలని పల్నాడు ఎస్పీ నుంచి తనకు సూచనలు అందాయన్నారు. పిన్నెల్లి తీవ్ర నేరాలకు పాల్పడ్డారని కోర్టుకు తెలిపారు. మధ్యంతర బెయిలు మంజూరు చేయవద్దని కోరారు. ఓట్ల లెక్కింపు రోజున అల్లర్లు సృష్టించే అవకాశం ఉందన్నారు.

పిన్నెల్లి దాడి బాధితుడు సీఐ నారాయణస్వామి తరఫు న్యాయవాది అశ్వనీకుమార్ వాదనలు వినిపించారు. హత్యాయత్నం వంటి తీవ్ర నేరాలకు సంబంధించిన కేసుల్లో అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడాన్ని ఓ కేసులో సుప్రీంకోర్టు తప్పుపట్టిందని గుర్తుచేశారు. బెయిలు మంజూరు సమయంలో పిన్నెల్లి పూర్వ నేర చరిత్రను సైతం పరిగణనలోకి తీసుకోవాలని కోర్టును కోరారు. 2019లో జరిగిన సాధారణ ఎన్నికల్లోనూ పిన్నెల్లి ఇదే తరహా నేరాలకు పాల్పడ్డారని కోర్టు దృష్టికి తెచ్చారు. అలాంటి వ్యక్తికి బెయిల్‌మంజూరు చేయొద్దని కోరారు.

## వైసీపీ రౌడీ మూకల అరాచకం

### జనసేన నేత కారు దగ్ధం

మచిలీపట్నం: కృష్ణాజిల్లా మచిలీపట్నంలో వైసీపీ రౌడీ మూకల అరాచకం మరోసారి వెలుగు చూసింది. జనసేన నాయకుడు కర్రి మహేష్ కారును వైసీపీ నేతలు దగ్ధం చేశారు. ఇంటి ముందు పార్క్ చేసిన కారును తగుల పెట్టడంతో ఆవేదనకు గురైన మహేష్.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మహేష్ మీడియాతో మాట్లాడుతూ.. ఆదివారం అర్ధరాత్రి రెండు గంటల తరువాత తన కారును వైసీపీ గూండాలు తగుల పెట్టారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డిని మాత్రమే అభిమానించాలనే శాసనం ఏమైనా ఉందా? జనసేనను అభిమానిస్తే ఇలా చేస్తారా అంటూ ప్రశ్నించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కోసం పని చేస్తే వైసీపీ మూకలు తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. గతంలో కూడా అర్ధరాత్రి తమ ఇంటిపై దాడి చేశారని మహేష్ వెల్లడించారు. తమను కొట్టి, చంపాలని చూశారని కేసు పెడితే, ఒక్క రోజులో వాళ్లంతా బయటకి వచ్చి దర్జాగా తిరుగుతున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు తన కారును తగులబెట్టి రాక్షసానందం పొందారన్నారు. ఆ మంటలు తమ ఇంటి గోడ వైపు సైతం వ్యాపించాయన్నారు. వంట గది అటే ఉందని... గ్యాస్ సిలిండర్లు అంటుకుని పెద్ద ప్రమాదం జరిగితే మా కుటుంబం మొత్తం చనిపోయేవాళ్లమన్నారు. తాను వైసీపీ వాళ్లను తిట్టలేదని.. వాళ్లతో గొడవకి వెళ్లలేదని మహేష్ అన్నారు. తాను మాత్రం పవన్ కల్యాణ్‌పై అభిమానంతో జనసేన కోసం పని చేస్తున్నానని తెలిపారు. పోలీసులు సరైన చర్యలు తీసుకోక పోవడం వల్లే వైసీపీ వాళ్లు దాడులకు తెగ పడుతున్నారని మహేష్ ఆరోపించారు.



# నాలుగేళ్లుగా నిద్రపోతున్నారా..?

- పోయిన ప్రాణాలకు ఎవరిది బాధ్యత?
- రాజ్‌కోట్ అధికారులను నిలదీసిన గుజరాత్ హైకోర్ట్
- ఉన్నతాధికారులపై బదిలీ వేటు



గాంధీనగర్: గుజరాత్‌లోని రాజ్‌కోట్ వీడియో గేమ్‌జోన్ అగ్ని ప్రమాద ఘటనలో 28 ఆహుతైన విషయం దేశవ్యాప్తంగా తీవ్ర విషాదం నింపింది. అందులో చిన్నారులు ఉండటం, వారంతా గుర్తించలేనివిధంగా కాలిపోవడం తీవ్రంగా కలచివేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో స్థానిక మునిసిపల్ అధికారుల తీరుపై ఆ రాష్ట్ర హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అమాయకుల ప్రాణాలు కోల్పోయిన తర్వాత చర్యలు చేపడతామని చెబుతోన్న రాష్ట్ర యంత్రాంగంపై తమకు విశ్వాసం లేదని పేర్కొంది. అగ్నిప్రమాదం కేసుపై గుజరాత్ హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. ఈసందర్భంగా రాజ్‌కోట్ మునిసిపల్ కార్పొరేషన్ (ఆర్ఎంసీ) అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడింది. "మీ పరిధిలో ఇంతటి భవనం ఉందని మీకు తెలియదా? కళ్లు మూసుకున్నారా? ఫైర్ సేఫ్టీ లేకుండా రెండున్నరేళ్లుగా ఇది ఉందని ఎలా చెబుతారు. టికెట్ వసూలు చేసేటప్పుడు వినోద పన్ను గురించి తెలియదా?" అని జస్టిస్ బైరెన్ వైష్ణవ్, జస్టిస్ దేవాన్‌దేశాయ్‌లతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. ఆ భవనం ప్రారంభ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ కూడా పాల్గొన్నట్లు మీడియా కథనాలను చూపిస్తూ... ఆ అధికారులు ఎవరు? వాళ్లంతా ఆడుకోవడానికి అక్కడికి వెళ్లారా? అని ప్రశ్నించారు. ఆ గేమ్ జోన్ ఏర్పాటైనప్పటి (2021) నుంచి ఈ ప్రమాదం జరిగినంతవరకు రాజ్‌కోట్ కమిషనర్లుగా పనిచేసినవారంతా ఈ విషాదానికి బాధ్యత వహించాల్సిందేనని హైకోర్టు ధర్మాసనం స్పష్టంచేసింది. వారంతా వేర్వేరుగా అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అనుమతుల కోసం టీఆర్‌పీ గేమ్ జోన్ తమను సంప్రదించలేదంటూ ఆర్ఎంసీ తరపు న్యాయవాది వివరించే సమయంలో హైకోర్టు ధర్మాసనం ఈ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ దురదృష్టకర సంఘటన నేపథ్యంలో... దీనికి ఓ వ్యక్తిని బాధ్యుడిని చేసేందుకు ప్రభుత్వం ముందుకురావాలని, అప్పుడే కఠిన చర్యలు తీసుకోవచ్చని తెలిపింది. పిటిషనర్ చేసిన విన్నపం పై ధర్మాసనం స్పందిస్తూ.. కఠిన చర్యలు ఎవరు తీసుకుంటారు? రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంపై 'మాకు నమ్మకం లేదు. మేం ఆదేశాలిచ్చిన నాలుగేళ్ల తర్వాత కూడా... ఇలా జరగడం ఇది ఆరోసారి. ప్రాణాలు కోల్పోవడాన్నే వాళ్లు కోరుకుంటారు. ఆ తర్వాత యంత్రాంగాన్ని 'పురమాయిస్తారు. ఫైర్ సేఫ్టీకి సంబంధించి ఓ పిల్‌పై గతంలో ఇచ్చిన ఆదేశాలపై ఏం చేశారు. గ నెలలుగా కార్పొరేషన్ ఏం చేస్తోంది' అని హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.

### ఉన్నతాధికారులపై బదిలీ వేటు...

అగ్నిప్రమాద ఘటనలో అధికారుల నిర్లక్ష్యంపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. రాజ్‌కోట్ మునిసిపల్ కార్పొరేషన్ చీఫ్ ఆనంద్ పటేల్, స్థానిక పోలీస్ కమిషనర్ రాజు భార్గవతోపాటు ఏసీపీ విధి చౌధరీ, డీసీపీ సుధీర్‌కుమార్ దేశాయ్‌లపై బదిలీ వేటువేసింది. ఈ ప్రమాదంలో అధికారుల నిర్లక్ష్యంపై రాష్ట్ర హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన గంటల వ్యవధిలో ఈ చర్యలు తీసుకోవడం గమనార్హం.

## జ్వరం వచ్చింది, విచారణకు రాలేను

### బెంగకూరు పోలీసులకు హేమ లేఖ



తనకు వైరల్ ఫీవర్ వచ్చిందని, డ్రగ్స్ కేసులో విచారణకు హాజరుకాలేనని సినీ నటి హేమ బెంగళూరు పోలీసులకు లేఖ రాశారు. రేవ్ పార్టీ కేసులో అరెస్టయిన ఆరుగురు నిందితులతో పాటు సినీ నటి హేమ కూడా సోమవారం విచారణకు హాజరుకావాలని బెంగళూరు సీసీబీ పోలీసులు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో తాను జ్వరంతో బాధపడుతున్నట్లు హేమ తెలిపారు. విచారణకు హాజరుకావడానికి ఇంకాస్త సమయం కావాలని కోరారు. అయితే, హేమ అభ్యర్థనను సీసీబీ పోలీసులు పరిగణనలోకి తీసుకోనట్లు తెలుస్తోంది. విచారణకు గైర్హాజరైన హేమకు కొత్తగా నోటీసులు పంపేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరోవైపు నటి హేమ సోమవారం ఉదయం సామాజిక మాధ్యమ వేదిక ఫేస్బుక్ లైవ్లో మాట్లాడారు. మనం తప్పు చేయనంతవరకూ ఎదుటివాళ్లకు భయపడాల్సిన అవసరం లేదు. ఒకవేళ మనం తప్పు చేసినా దేవుళ్లం కాదు కదా! పొరపాటు జరిగినా సారీ చెప్పొచ్చు. ఒక అబద్ధం చెబితే దాన్ని కప్పిపుచ్చడానికి 100 అబద్ధాలు ఆడాలి. 99శాతం అబద్ధాలు ఆడకుండా ఉండటం మంచిది. అందుకే నేను ఎప్పుడూ హ్యాపీగా ఉంటాను. ప్రస్తుతం నాకు ఎలాంటి షూటింగ్లు లేవు. మరీ అత్యవసరమైతేనే వెళ్తున్నాను. మరో మూడు నెలలు ఖాళీగా ఉంటాకని హేమ అన్నారు

## మేనిఫెస్టోలో వాగ్దానాలను అవినీతిగా పరిగణించలేం

### పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అవినీతిగా పరిగణించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అవి ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలకు ఆర్థిక సాయం చేసినట్లవుతుందని పిటిషనర్ చేసిన వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. గతేడాది కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా, కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. చామరాజనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జమీర్ అహ్మద్ ఖాన్ గెలుపొందారు. అయితే, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పేర్కొన్న ఐదు హామీలు అవినీతి కిందికి వస్తాయని, అందుకే తమ నియోజకవర్గం నుంచి గెలిచిన జమీర్ ను అనర్హుడిగా ప్రకటించాలని శశాంక జె శ్రీధర అనే వ్యక్తి కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123 ప్రకారం... మేనిఫెస్టో హామీలను అవినీతిగా ప్రకటించలేమని హైకోర్టు స్పష్టం చేసి పిటిషన్‌ను కొట్టేసింది. దాంతో శశాంక సుప్రీంకోర్టు మెట్లెక్కారు. మేనిఫెస్టో వాగ్దానాల ద్వారా ప్రజలకు ఆర్థికసాయం అందించినట్టవుతుందని, ఆ వాగ్దానాలతో పార్టీ అభ్యర్థి కూడా అవినీతికి పాల్పడినట్టవుతుందని శశాంక పేర్కొన్నారు. శశాంక పిటిషన్ పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు... కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న వాగ్దానాలు అవినీతి కిందికి ఎలా వస్తాయని, పిటిషనర్ వాదన విచిత్రంగా ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాజకీయ పార్టీలు వారి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు ఎన్నికల చట్టాల ప్రకారం అవినీతి కిందికి రావని స్పష్టం చేసింది. ఈ క్రమంలో పిటిషనర్ వాదనలను తోసిపుచ్చింది.

## కవిత బెయిల్ పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టులో విచారణ నేటికి వాయిదా

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణను ఢిల్లీ హైకోర్టు మంగళవారానికి వాయిదా వేసింది. సీబీఐ, ఈడీ కేసుల్లో దాఖలైన బెయిల్ పిటిషన్లపై జస్టిస్ స్వర్ణకాంత శర్మ మంగళవారం తదుపరి విచారణ చేపట్టనున్నారు. కాగా, తన పిటిషన్లో కవిత బెయిల్ కోరటంతో పాటు తన అరెస్టు, రిమాండ్‌ను కూడా సవాల్ చేశారు. కవిత తరపున వాదనలు వినిపించిన న్యాయవాది విక్రమ్ చౌదరి ఆమె అరెస్టులో దర్యాప్తు సంస్థలు చట్టాన్ని ఉల్లంఘించాయని పేర్కొన్నారు. ఇప్పటికే ఈడీ, సీబీఐలు కౌంటర్ అఫిడవిట్లను దాఖలు చేశాయి. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు తదుపరి విచారణ జరగనుంది.

## ఎన్టీఆర్‌కు భారత భారతరత్న ఇవ్వాలి

### - కేంద్రానికి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ వినతి



అమరావతి: సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు అని భావించి, పేదవాడికి పట్టెడన్నం పెట్టడమే లక్ష్యంగా పాలన సాగించి, తెలుగువారి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన దివంగత నేత ఎన్టీఆర్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ రంగంలో ఎన్టీఆర్ ఒక సంచలనం అన్నారు. నిరంతరం పేదలు, బలహీన వర్గాలు, మహిళల గురించి ఆలోచించిన మానవతా వాది ఎన్టీఆర్ అన్నారు. చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా..గతమెంతో ఘన కీర్తి కలవాడా! అనే పాట ఎప్పుడు, ఎక్కడ వినిపించినా తెలుగువాడికి వెంటనే గుర్తొచ్చే పేరు నందమూరి తారక రామారావు. అన్నారు. ఆ పాట రాసింది ఆయన కాకపోయినా.. తెలుగువారి కీర్తి అంటే ఎన్టీఆరే అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నో అద్భుతమైన పథకాలను పేదవాళ్ళ కోసం ప్రవేశపెట్టారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి కోటి 20లక్షల పేద కుటుంబాల ఆకలి తీర్చారు. రాష్ట్రంలో పేద ప్రజలకు పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టారు, పెద్దలకు జనతా వస్త్రాలు పంపిణీ చేశారు. పేదలకు తొలి సారిగా వృద్ధాప్య పింఛన్లు నెలకు 30 రూపాయలు ఇచ్చి ఆదుకున్నారు, దేశంలోనే తొలిసారి మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా కృష్ణా, పెన్నా నదులను అనుసంధానం చేశారు, పేద విద్యార్థులకు గురుకుల ఆశ్రమ పాఠశాలు, సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేశారు, విజయవాడలో ఎన్టీఆర్ మెడికల్ అండ్ హెల్త్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు, ప్రతి మండలంలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశారు. దేశంలో తొలి మహిళా విశ్వవిద్యాలయాన్ని తిరుపతిలో ఏర్పాటు చేశారు. ప్రజల వద్దకు పాలన తీసుకొచ్చేందుకు కృషి చేశారు, రాష్ట్రంలో 330 తాలూకాలను 1104 మండలాలుగా చేసి మండల వ్యవస్థను ఏర్పాటు చేసిన మహనీయుడు ఎన్టీఆర్. ఎన్టీఆర్ గురించి. క్లుప్తంగా చెప్పాలంటే సామాన్య రైతు కుటుంబంలో పుట్టి తార స్థాయికి ఎదిగిన నిత్య కృషీవలుడు, పల్లె ప్రజల మదిలో గూడుకట్టుకున్న తారక రాముడు, నటసార్వభౌముడు. నాలుగు దశాబ్దాల పాటు సినీ ప్రపంచానికి తిరుగులేని రారాజు. తరువాత రాజకీయాల్లోకి వచ్చి యావత్ భారతావనికి ఆదర్శంగా నిలిచిన ప్రజా నాయకుడు. అందరితోనూ అన్న అని పిలిపించుకున్న ఆయన పేదల పెన్నిధిగా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి, తొమ్మిది నెలల అతి స్వల్ప కాలంలో 23 జిల్లాలను ఒక ప్రభంజనంలా చుట్టేసి అఖండ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే సాధ్యమయింది. బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సును త్రికరణ శుద్ధిగా కోరుకుని, పరిపాలనకు సరికొత్త భాష్యం చెప్పారు. ఎన్టీఆర్ ఈ రాష్ట్రానికి చేసిన సేవలు ఎవరూ మరిచిపోలేరు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదే. ఎన్టీఆర్ తరువాత ఆయన అడుగుజాడల్లో చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశంపార్టీ పురోగమిస్తోంది. 2024 ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధిస్తుంది. సంపదను సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగిన చంద్రబాబు నాయకత్వం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. తెలుగు వెలుగును నలు దిశలా వ్యాపింప చేసిన యుగ పురుషుడు ఎన్టీఆర్‌ను కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో గౌరవించాలని రమేష్ అభిప్రాయపడ్డారు.

## లోన్‌యాప్ రుణపాశానికి ఇంజినీరింగ్ విద్యార్థి బలి



విజయవాడ: లోన్ యాప్‌లో అప్పు తీసుకోవడం ఇంజినీరింగ్ విద్యార్థి ప్రాణాలు తీసింది. లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు తట్టుకోలేక విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. విజయవాడకు చెందిన మురికింటి వంశీ (22) ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. అవసరం ఉండడంతో ఇంట్లో తెలియకుండా ఓ లోన్ యాప్‌లో రూ.10 వేలు రుణం తీసుకున్నాడు.అయితే యాప్ నిర్వా హకులు అతడిని రూ.1లక్ష కట్టాలంటూ వేధింపులకు గురిచేశారు. ఈ విషయం ఇంట్లో చెప్పడానికి భయపడిన వంశీ ఈ నెల 25న ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అనంతరం తాను చనిపోతున్నట్లు కుటుంబ సభ్యులకు సందేశం పంపాడు. ఆ తర్వాత నుంచి అతని ఫోన్ స్విచ్ఛాఫ్ అయింది. ఆందోళన చెందిన కుటుంబీకులు రెండు రోజులుగా వంశీ కోసం గాలించారు. ఈ క్రమంలో తాడేపల్లిలో కృష్ణా నది వద్ద అతని మొబైల్ ఫోన్, బైక్, చెప్పులను గుర్తించారు. దాంతో నదిలో గాలింపు చేపట్టగా వంశీ మృతదేహం దొరికింది. తండ్రి ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బలహీనపడిన రెమాల్ తుపాన్...

## ఊపిరి పీల్చుకున్న బెంగాల్

కోల్‌కతా : బంగాళాఖాతంలో ఏర్పడిన 'రెమాల్ తుపాను బంగ్లాదేశ్, పశ్చిమబెంగాల్ సరిహద్దుల్లో తీరం దాటిన తర్వాత విధ్వంసం సృష్టించింది. తీరం దాటే సమయంలో తుపాను దాటికి బెంగాల్ వణికిపోయింది. 185 కి.మీ వేగంతో వీచిన బలమైన గాలులకు వందల సంఖ్యలో వృక్షాలు నేలకొరిగాయి. సాధారణ రైలు, మెట్రో రైలు సర్వీసులతోపాటు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కోల్‌కతాలో అనేక చోట్ల నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

సోమవారం ఉదయం నుంచి తుపాను బలహీన పడినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో రాష్ట్ర, జాతీయ విపత్తు ప్రతిస్పందన నిర్వహణ దళాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. తుపాను ప్రభావిత ప్రాంతాల నుంచి ముందస్తుగా సుమారు లక్షకుపైగా మందిని సురక్షిత ప్రాంతాలకు అధిరారులు తరలించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకపోవడంతో తీర రాష్ట్రం ఊపిరి పీల్చుకున్నట్లయ్యింది. నిలిపివేసిన విమాన సర్వీసులు... 21 గంటల తర్వాత తిరిగి ప్రారంభమయ్యాయి. పట్టాలపై నీరు నిలిచిపోవడంతో పలు మార్గాల్లో మెట్రో సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. రెస్క్యూ బృందాలు సహాయక కార్యక్రమాల్లో నిమగ్నమయ్యాయి. గతంలో విధ్వంసం సృష్టించిన అంఫన్



తుపానుతో పోలిస్తే రెమాల్ ప్రభావం తక్కువేనని కోల్‌కతా మేయర్ ఫర్హాద్ హకీమ్ వెల్లడించారు. కూలిన వృక్షాల తొలగింపు చర్యలు చేపట్టామన్నారు. 'సుందర్బన్ ప్రాంతంలోని గోసాబాలో ఇద్దరు మృతి చెందగా, మరో ముగ్గురు గాయాలపాలైనట్లు సమాచారం. అటు బంగ్లాదేశ్ కూడా 8లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది.

# రాహుల్ వచ్చాక దిగజారిన కాంగ్రెస్ పార్టీ ప్రమాణాలు

## - అమిత్ షా ఆగ్రహం



ఢిల్లీ: కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై నిప్పులు చెరిగారు. రాహుల్ కాంగ్రెస్ లో చేరిన తర్వాత పార్టీ రాజకీయ స్థాయి పాతాళానికి పడిపోయిందని ఎద్దేవా చేశారు. ఓ వార్తా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతీ విషయానికి సమావేశాలకు హాజరుకాకుండా పార్లమెంటును అగౌరవ పరుస్తుందని అసహనం వ్యక్తంచేశారు. కేంద్రం చేసిన చట్టాలపై వారు లేవనెత్తే ప్రతీ ప్రశ్నకు తాము సమాధానం చెప్తామని, అయినా కూడా సమావేశాల మధ్యలో లేచి వెళ్లిపోవడం, చర్చలు జరగకుండా అపడానికి ప్రయత్నించడం వంటి చర్యలకు పాల్పడతారని దుయ్యబట్టారు. ఇవి రాజ్యాంగ వ్యతిరేక చర్యలు కావా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్‌లోకి రావడంతో ఆ పార్టీ కార్యకలాపాల్లో మార్పు వచ్చిందని, అప్పటినుంచి పార్టీ ప్రమాణాలు పడిపోయాయన్నారు. గత 20 ఏళ్లుగా వారు పార్లమెంటును ఆ బహిష్కరించడానికి రకరకాల సాకులు చెప్తున్నారన్నారు. "రాష్ట్రపతి ప్రసంగానికి ప్రధానమంత్రి సమాధానం ఇస్తున్నప్పుడు గంటన్నర పాటు ఆయనకు అంతరాయం కలిగించడం నా రాజకీయ చరిత్రలో నేనెప్పుడూ చూడలేదు. దేశ ప్రజలు తమ ఓట్లతో నరేంద్ర మోదీని ప్రధాని పదవిలో కూర్చోబెట్టారు. ఆయనను అగౌరవపరచడం రాజ్యాంగ వ్యవస్థను అగౌరవపరచడంతో సమానం"అని షా పేర్కొన్నారు.

# మరో ఏడు రోజులు బెయిల్ పొడిగించండి

## - సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్



ఢిల్లీ: ఎన్నికల ప్రచారం నేపథ్యంలో తనకు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను మరో ఏడు రోజులు పొడిగించాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంలో పిటిషన్ వేశారు. ఇటీవల ఆయన తీవ్ర ఆరోగ్య సమస్యలను పేర్కొంటూ వైద్య పరీక్షలు చేయించుకోవడానికి బెయిల్ మంజూరు చేయమని సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరడంతో జూన్ 1వరకు సుప్రీం కేజ్రీవాల్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది. ఢిల్లీలోని మ్యాక్స్ హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఆయనకు ప్రాథమిక పరీక్షలు పూర్తయ్యాయని, మరి కొన్ని వైద్య పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందని వైద్య బృందం తెలిపింది. సీఎం ఆరోగ్యానికి కీలకమైన వైద్య పరీక్షలు పూర్తి చేసేందుకు మరో ఏడు రోజులు బెయిల్ పొడిగించాలని కేజ్రీవాల్ తరపు న్యాయవాది సుప్రీం కోర్టును అభ్యర్థించారు. మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అంతకుముందు ఈ కేసులో విచారణకు రావాలంటూ దర్యాప్తు సంస్థ తొమ్మిదిసార్లు సమన్లు జారీ చేసింది. వాటికి స్పందించకపోవడంతో కస్టడీలోకి తీసుకుంది. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం నిర్వహించుకునేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు. దీంతో సర్వోన్నత న్యాయస్థానం మే 10న మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

# నాసిక్ ఎంఐఎం నేతపై కాల్పులు



నాసిక్: మాలేగావ్ మాజీ మేయర్, ఏఐఎంఐఎం నేత అబ్దుల్ మాలిక్ మహమ్మద్ యూనిస్‌పై సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఆయనకు మూడు తూటాలు తాకాయి. వెంటనే స్థానిక ఆస్పత్రిలో చేర్పించి చికిత్సను అందించారు. ఛాతి ఎడమ భాగం, కుడి తొడ, కుడి చేయికి గాయాలయ్యాయి. పరిస్థితి తీవ్రంగా ఉండటంతో ఆయన్ను నాసిక్‌లో మరో వైద్యశాలకు తీసుకెళ్లారు. మహారాష్ట్ర ఎంఐఎం శాఖలో అబ్దుల్ ప్రముఖ నాయకుడు. సోమవారం తెల్లవారు జామున 1.20 సమయంలో ఓల్డ్ ఆగ్ర రోడ్డులోని ఒక రెస్టారంట్ ఎదుట కూర్చొని ఉండగా ఈ దాడి జరిగినట్లు నాసిక్ పోలీసులు వెల్లడించారు.

నిందితుల కోసం ఇప్పటికే గాలింపు చర్యలు చేపట్టారు. నగరంలో వేసవి తీవ్రతకు స్థానికులు అర్ధరాత్రి కూడా మెలకువగానే ఉండటం ఇక్కడ పరిపాటి. అబ్దుల్ మాలిక్‌పై దాడి వార్త తెలియగానే పెద్ద సంఖ్యలో స్థానికులు అక్కడికి వచ్చారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అక్కడకు చేరుకొని సంయమనం పాటించాలని కోరారు. భారీ ఎత్తున భద్రతా దళాలను మోహరించారు.

# నన్ను క్షమించండి...సిట్ ముందు హాజరౌతా...

## - వీడియో సందేశంలో ప్రజ్వల్ రేవణ్ణ



బెంగళూర్: లైంగిక దౌర్జన్యాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రస్తుతం పరారీలో ఉన్న ఆయన... కేసు విచారణకు సహకరిస్తానని, శుక్రవారం (మే 31న) సిట్ ముందు వ్యక్తిగతంగా హాజరవుతానంటూ తొలిసారి ఓ వీడియో సందేశం విడుదల చేశారు. "నన్ను తప్పుగా అర్థం చేసుకోకండి. నాపై తప్పుడు కేసులు బనాయించారు. ఇవన్నీ రాజకీయ కుట్రలో భాగమే. ఇప్పటికే కుంగుబాటుకు లోనయ్యాను. అయితే, న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంది" అని తెలిపారు. తన ఆచూకీ చెప్పనందుకు... తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, జేడీఎస్ శ్రేణులకు ప్రజ్వల్ క్షమాపణలు చెప్పారు. "విదేశాల్లో ఎక్కడున్నానో సరైన సమాచారం ఇవ్వనందుకు కుటుంబసభ్యులకు, కుమారస్వామికి, పార్టీ కార్యకర్తలకు క్షమాపణలు చెబుతున్నా. ఏప్రిల్ 28న పోలింగ్ ముగిసినప్పుడు నాపై ఎటువంటి కేసు లేదు. ఆ తర్వాత రెండు, మూడు రోజులకు ఆరోపణలు వెల్లువెత్తినట్లు చూశాను" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతర సీనియర్ నాయకులూ తనపై వచ్చిన ఆరోపణలపై బహిరంగంగా మాట్లాడారని, ఇది రాజకీయ కుట్రేనని ఆరోపించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థిగా హాసన నుంచి పోటీ చేసిన ప్రజ్వల్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఆయనకు సంబంధించినవిగా చెబుతున్న కొన్ని అభ్యంతరకర వీడియోలు వెలుగులోకి రావడమే గాక. బాధిత మహిళలు ఒక్కొక్కరిగా బయటకు వచ్చి ఆయనపై ఫిర్యాదులు చేశారు. ఈ క్రమంలోనే కర్ణాటకలో ఆయనపై అత్యాచారం, కిడ్నాప్ కేసు నమోదైంది. అయితే... ఏప్రిల్ 31నే ప్రజ్వల్ దేశం విడిచి జర్మనీ వెళ్లిపోయినట్లు వార్తలు వచ్చాయి. ప్రజ్వల్ విదేశాలకు పరారై నెల రోజులైనా... ఇప్పటివరకు ఆయన ఆచూకీని ప్రత్యేక దర్యాప్తు బృందం గుర్తించలేకపోయింది. నాలుగుసార్లు నోటీసులు, ఒక అరెస్టు వారెంటు, బ్లూ కార్నర్, కార్నర్ నోటీసులు జారీ అయ్యాయి. దౌత్య పాస్‌పోర్టు రద్దు చేసేందుకు కేంద్ర విదేశాంగ శాఖ చర్యలు చేపట్టింది. విచారణకు హాజరు కావాలని ఆయన తండ్రి హెచ్‌డీ రేవణ్ణ, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ బహిరంగ విన్నపాలు చేసుకున్నా అటునుంచి స్పందన లభించ లేదు. సరిగ్గా నెల రోజులకు ప్రజ్వల్ ఈమేరకు స్పందించారు.

# భారత్‌లోనూ స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహం



చంఢీఘడ్: న్యూయార్క్ లో ప్రసిద్ధి చెందిన స్టాచ్యూ అఫ్ లిబర్టీ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతుండదంతో నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వీరు ఇలా ఆశ్చర్యపోవడానికి కారణం ఆ విగ్రహం భారత్‌లో ఉండటమే. పంజాబ్ లోని తరణ్ తారణ్ ప్రాంతంలో ఉన్న ఓ బిల్డింగ్‌పై స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ నమూనాను నిర్మిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆలోక్ జైన్ అనే నెటిజన్ ఈ వీడియోను పంచుకుంటూ పంజాబ్‌లో ఓ ఇంటిపై స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహం ఏర్పాటు చేశారు అంటూ రాసుకొచ్చారు. దీంతో ఈ పోస్టు వైరల్‌గా మారింది. నెటిజన్లు వైరల్ వీడియోపై స్పందిస్తూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఓ నెటిజన్ స్పందిస్తూ అది తప్పకుండా వాటర్ ట్యాంక్ అయి ఉంటుంది. ఎందుకంటే పంజాబ్‌లో మనం విమానాలు, ఎస్‌యూవీలు మొదలైన ఆకారాల్లో ఉన్న ట్యాంక్‌లను చూస్తాము అని వ్యాఖ్యానించారు. మరో నెటిజన్ స్పందిస్తూ మీరు కోరుకున్న దేశానికి వెళ్లడానికి వీసా దొరకకపోతే ఈ విధంగా ఏర్పాటు చేసుకోవచ్చు అంటూ రాసుకొచ్చారు. మరో నెటిజన్ ఇకపై లిబర్టీని చూడాలంటే మనం న్యూయార్క్ వెళ్లాల్సిన అవసరం లేదు. ఈ ఇంటికి వెళ్తే సరిపోతుంది అంటూ చమత్కరించారు. ఇప్పటి వరకు ఈ వీడియోను 3,18,000 మంది నెటిజన్లు వీక్షించారు. 1884లో యూఎస్ స్వాతంత్రదినోత్సవానికి గుర్తుగా ఫ్రాన్స్ బహుమతిగా స్టాచ్యూ ఆఫ్ లిబర్టీని ఇచ్చింది. ప్రస్తుతం ఇది న్యూయార్క్‌లోని బేలోని లిబర్టీ ద్వీపంలో ఉంది. ఈ విగ్రహం ఎత్తు 305 అడుగుల (93 మీటర్లు). గ్రీకు పురాణాల్లోని స్వేచ్ఛా దేవత విగ్రహాన్ని పోలివుంటుంది. కుడి చేతిలో దివిటీ, ఎడమ చేతిలో స్వాతంత్ర ప్రకటనకు సంబంధించిన పుస్తకం ఉంటాయి.